بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక

Weekly BADAR Qadian

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి 6

సంచిక 22

వార్షిక చందా 575/-రూ॥

www.akhbarbadrqadian.in

03 జూన్, 2021 క్రీ, శ.

03 ఎహ్సాన్ 1400 హి, శ.

21 షవ్వాల్ 1442 హి, ఖ.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ

وَبَارِکْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یٰۤاَہۡلَ الۡکِتٰبِ قَدۡ جَآءَکُمۡ رَسُوۡلُنَا یُبَیِّنُ لَکُمۡ کَثِیۡرًا مِّمَّا کُنۡتُمۡ تُخۡفُوۡنَ مِنَ الۡکِتٰبِ وَیَعۡفُوۡا عَنۡ کَثِیۡرٍ ۬ؕ قَدۡ جَآءَکُمۡ مِّنَ اللّٰہِ نُوۡرٌ وَّکِتٰبٌ مُّبِیۡنٌ (المائدہ:16)

అనువాదం: ఓ పవిత్ర గ్రంథమును అందుకున్న ప్రజలారా! నిశ్చయముగా మా ప్రవక్త వచ్చియున్నాడు. మీరు పవిత్ర గ్రంథములోని ఏ అంశములను దాచు చున్నారో వాటిని అతడు స్పష్టముగా మీకు తెలియజేయు చున్నాడు. ఎన్నింటినో అతడు క్షమిస్తున్నాడు. నిశ్చయముగా మీ వద్దకు అల్లాహ్ నుండి ఒక తేజోవంతమైన, ప్రకాశవంతమైన గ్రంథము వచ్చియున్నది.

నేను తెల్పుసత్యమేమనగా, ధార్మిక సేవకులకు మరియు ప్రజా సేవకులకే అల్లాహ్ దృష్టిలో అధిక ప్రాధాన్యతలు, గౌరవమర్యాధలు గలవు. అన్యులు కుక్కల వలె. నక్కల వలె మరణించిన కూడ అతడు ఏ మాత్రం పట్టించుకోడు.

**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

### దుఆ యొక్క వాస్తవికత:-

దుఆ అంశంపై మరల వ్రాయవలసిన తప్పని పరిస్థితులు వచ్చాయని అర్థమవుచున్నది. గతంలో వ్రాసిన అంశాలు సరిపోలేదు. దుఆ చాలా సున్నితమైన అంశం. ఇందుకోసం నిబంధనలు గలవు. అవేమనగా, దుఆలను యాచించునట్టి వ్యక్తి మరియు దుఆలు ఆలకించునట్టి వ్యక్తుల మధ్య ఒక పటిష్టమైన అనుబంధము ఏర్పడవలెను. ఫలితముగా ఒకరి బాధ మరొకరిదిగా, ఒక సంతోషము మరొకరిదిగా భావించబడును. ఏ విధముగానైతే పాలు త్రాగు బాలల ఏడుపులు తల్లులను కట్టిపడేస్తాయో, వారి చాతులలో పాలు నిండిపోతాయే అదే విధముగా దుఆలను యాచించు వారి స్థితి, రోధనలు, ఆవేధనల వలన దుఆలు ఆలకించు వ్యక్తికూడ భావొద్వేగానికి గురై, పటిష్ట అనుబంధమును ఏర్పర్చుకోవాలి.

### ఏకాగ్రత మరియు భాక్తిభావాలు దేవుని నుండే అనుగ్రహించబడుతాయి:-

మరల ఇలా తెలిపారు: అసలు విషయమేమనగా, సత్కార్యములన్నియు దైవానుగ్రహముతోనే సాధ్యపడుతాయి. వాటిలో స్వయం కృషి ప్రమేయమంటూ ఏమి ఉండదు. పైగా దేవుడు ఎవరినైన విజయ పంథంలో నడిపించాలని కోరుకున్నచో వారికి ఏకాగ్రత మరియు భక్తి భావాలను కూడ తన సన్నిది నుండే అనుగ్రహిస్తాడు. కాని విధానాల పరంపర దృష్ట్యా దుఆలను ఆలకించు వ్యక్తిలో ఒక తీవ్రమైన చలనంను మరియు కదలికలను కల్పించవలెను. ఇందుకోసం దుఆలు యాచించు వారు తమ స్థితగతులను అందుకు అనుగుణముగా మార్చుకుంటూ దుఆలను ఆలకించు వ్యక్తి శ్రద్ధను తమవైపు మళ్ళించుకోవడం తప్ప మరెలాంటి ప్రత్యన్మయం లేదు.

### దుఆ మరియు ధార్మిక సేవాదృక్పథం:-

ఒక వ్యక్తి ధార్మిక సేవలో నిమగ్నమైయున్నాడని, అతని స్వరూపం దేవుని కొరకు, దేవుని ప్రవక్త కొరకు, దేవుని గ్రంథము కొరకు, దేవుని దాసుల కొరకు ప్రయోజన కరమైనదని నాకు తెలిసినప్పుడు లేదా అతనిని చూసినప్పుడు అతని కొరకు దుఆ చేయాలనే తపన, ఆసక్తి నాలో పెరిగి పోతుంటాయి. అంతేగాకా అలాంటి వ్యక్తికి ఏదైన చెప్పలేనంత ఇబ్బంది కల్గినచో వాస్తవానికి ఆ ఇబ్బంది నాకు కూడ కల్గినట్లే అవుతుంది. కావున నా మిత్రులందరు తమ హృదయాలలో ధార్మికసేవా దృక్పథ సంకల్పంను ఏర్పర్చుకోవాలి. ఎవరికి ఏ విధమైన ధార్మిక సేవ భాగ్యము లభించిన కూడ దానిని పూర్తిచేయవలెను.

నేను తెల్పుసత్యమేమనగా, ధార్మిక సేవకులకు మరియు ప్రజా సేవకులకే అల్లాహ్ దృష్టిలో అధిక ప్రాధాన్యతలు, గౌరవమర్యాధలు గలవు. అన్యులు కుక్కల వలె. నక్కల వలె మరణించిన కూడ అతడు ఏ మాత్రం పట్టించుకోడు. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 295-296, ప్రచురణ ఖాదియాన్ 2018).

అంధాకారము మరియు ప్రకాశముల మధ్య ఏమైన పోటి ఉంటుందా?. కొద్దిపాటి వెలుతురు గదిలో ఉన్న చీకటినంతటిని దూరం చేస్తుంది. వెలుగు లేకపోవడాన్నే అంధాకారము అంటారు. కావున వెలుగు ముందు వెలుగులేని అంధాకారానికి ఏమైన విలువ ఉంటుందా?.

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు రఅద్ 17సూక్తి ని విశ్లేషిస్తూ ఈ విధముగా తెలిపారు:

దేవుని సృష్టి చాలా విచిత్రమైనది. ప్రపంచములో ఎంతమందిని అల్లాహ్ తాలా సృష్టించాడో వారందరి జీవితం దు:ఖాలలో, కష్టాలలోనే కొనసాగుతుంది. హజ్రత్ మసీహ్ దేశాన్నే వదిలి వెళ్ళిపోయారు. ఎన్నో రకాల సమస్యలను ఎదుర్కొవలసి వచ్చింది. హజ్రత్ హుస్సేన్ రజి అమరులైనారు. రామచంద్ర మహారాజు కష్టాలను అనుభవించారు. లా యమ్‌లికూన లి అన్ఫుసిహిం లో తెల్పినదేమనగా, వారు తమ ప్రాణాలనే కాపాడుకోలేక పోయినప్పుడు మీకు ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చుతారు. హల్ యస్తవిల్ అఅమా వల్ బసీరు అనగా చూపు ఉన్నవారు, అంధులు సమానమగుదురా?. అనగా మీకు మీరు అధిక సంఖ్యలో ఉన్నారనే గర్వం ఉన్నది. కాని తెలుసుకోవలసిన విషయమేమనగా అధిక సంఖ్య అన్ని వేళలలో ప్రయోజనాన్నే చేకూర్చుతుందా?. అనేక మంది అంధులు ఏకమైనచో వారు శక్తికి చిహ్నామా? లేకా బలహీనతకు చిహ్నామా?. చూపు ఉన్న ఒక్క వ్యక్తి వెయ్యి అంధుల కన్న గొప్పవాడు. అదే విధముగా ఈ ప్రవక్తకు వీరిని అనుసరించువారికి వారి దేవుని నుండి జ్ఞానోదయం లభిస్తుంది. మీ ఎత్తుగడలు, ప్రణాళికలను గూర్చి వారి దేవుడు వారికి దైవవాణి ద్వారా తెలియజేస్తాడు. కావున వీరి ఉదాహరణ చూపు గల వ్యక్తితో పోల్చడం జరిగింది. కాని వారి దేవుడు ఎలాంటి ఎత్తుగడలు వేస్తున్నాడు అనే విషయం మీకు ఏమైనా తెలుసునా?. ఎందుకనగా వారికి దేవుని వైపు నుండి, సృష్టి ధర్మపు గోప్య ప్రభావాల రూపంలో అనేక సహకారాలు సహాయముగా అందించబడు తున్నాయి. వాటిగూర్చి మీకు ఏమియు తెలియదు. అలాంటప్పుడు మీరు వారిని వారి అనుచరులను ఏవిధముగా ఎదుర్కొగలరో ఒక్కసారి ఆలోచించి చూడండి. వీరు తక్కువ సంఖ్యలో ఉన్నంట మాత్రమున ఏమైంది. ఉన్నవారందరు చూపు గలవారే కదా?.

హల్ తస్తవి జ్జులుమాతు వన్నూర్ అనగా అదే విధముగా ఇలా తెలిపాడు: అంధాకారము మరియు ప్రకాశముల మధ్య ఏమైన పోటి ఉంటుందా?. కొద్దిపాటి వెలుతురు గదిలో ఉన్న చీకటినంతటిని దూరం చేస్తుంది. వెలుగు లేకపోవడాన్నే అంధాకారము అంటారు. కావున వెలుగు ముందు వెలుగులేని అంధాకారానికి ఏమైన విలువ ఉంటుందా?. అనగా మీ వద్ద ధర్మజ్ఞానం లేదు. కాని వారి వద్ద ఉన్నది. అలాంటప్పుడు వారికి మీకు పోటి ఎలా ఉంటుంది?. వారి ధర్మజ్ఞానపు పునాధులు సత్యంపై ఉన్నాయి. కాని మీ జ్ఞానపు పునాధులు కేవలం మూర్ఖత్వం మరియు తిరస్కరణలపై మాత్రమే ఉన్నాయి.

(తదుపరి సంచికలో)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

### మృతదేహాన్ని గౌరవించాలి. అది అన్యమతస్థుల మృతదేహమైనకూడ.

(1311) హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజియల్లాహు అన్హు ఈ విధముగా ఉల్లేఖించారు: మా ముందు నుండి ఒక మృత దేహాన్ని తీసుకొని వెళ్ళుచున్నారు. దానిని చూసి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం లేచి నిలబడ్డారు. కావున మేము కూడ లేచి నిలబడ్డాము. అపై మేము ఓ అల్లాహ్ ప్రవక్త! ఇదొక యూదుడి మృతదేహం అని విన్న వించు కున్నాము. అందుకు హుజూర్ (స) మీరు ఎప్పుడైన మృత దేహాన్ని తీసుక పోవడాన్ని చూసినచో లేచి నిలబడండి అని తెలిపారు.

(1312) అబ్దుర్రహ్మాన్ బిన్ అబిలైలా ఈ విధముగా ఉల్లేఖించారు: హజ్రత్ సుహైల్ బిన్ హనీఫ్ మరియు హజ్రత్ ఖైస్ రజి బిన్ సఅద్ ఇరువురు ఖాదిసియాలో కూర్చొని ఉన్నారు. అంతలోనే కొందరు వ్యక్తులు వారి ముందు నుండి ఒక మృతదేహాన్ని తీసుకొని వెళ్ళుచున్నారు. దానిని చూసి వారు ఇరువురు లేచి నిలబడ్డారు. అందుకు ప్రజలు ఆ ఇరువురికి ఈ మృతదేహం ఈ ప్రాంతానికి చెందిన ఒక సాధారణ వ్యక్తిదని తెలిపారు. అప్పుడు వారు ఇరువురు అక్కడి ప్రజలతో “ ఒకసారి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందు నుండి ఒకరి మృతదేహాన్ని తీసుకొని వెళుచుండగా దానిని చూసి హుజూర్ (స) లేచి నిలబడ్డారు. అందుకు అనుచరులు హుజూర్ ఇది ఒక యూదుడి మృతదేహం అని తెలుపగా అందుకు హుజూర్ (స) యూదుడు మనిషి కాదా? అని నచ్చుజెప్పారు అని తెలియజేశారు. (సహి బుఖారి, కితాబుల్ జనాయిజ్ సంపుటి 2, ప్రచురణ 2006, ఖాదియాన్).

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

అహ్మదియ్య జమాత్‌లో ఒక వాక్యమును ప్రతి స్త్రీ, పురుషుడు, పిల్లలు, పెద్దలు గుర్తించెదరు. అదేమనగా " నేను ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత నిచ్చెదను" . ఎల్ఫూజాత్ సంపుటి 2, పుట 70, 1985 ఇంగ్లాండ్)

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) కూడ మనకు ఇటు వైపు ప్రత్యేక శ్రద్ధ కల్పించెను. సాధారణముగా ఖలీఫాలు వారి ఉపన్యాసములలో మరియు ఉపన్యాసకులు వారి ఉపన్యాసములలో, రచనలలో ఈ వాక్యమును ప్రస్తావించెదరు. బైఅత్ నిబందనల సారాంశము కూడ ధర్మమునకు ప్రాధాన్యత నిచ్చెదననుదే. అదే విధముగా బైఅత్ పదాలలో కూడ మనము ఈ పదాలను ఉచ్చరిస్తూ ఉంటాము. మొత్తమునకు ఈ వాక్యము ప్రతి అహ్మదీ వాగ్దానము. దీనిపైనే అతని బైఅత్ ఆధారపడి యున్నది. అంతేగాక జమాత్‌తో, ఖిలాఫత్‌తో అనుసందానికి కూడ ఇదే ఆధారం. ఒక వేళ ఇలా కానిచో బైఅత్ వాగ్దానము అసత్యమౌతుంది. అదేవిధముగా బైఅత్ ప్రకటణ మరియు అల్లాహ్ అనుగ్రహ సంభాషణలన్నియు కేవలం మాటలుగానే మిగిలిపోవును. అందులకే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) ఒక చోట ఇలా తెల్పిరి.

" ఎవరైన నేను ధర్మమునకు ప్రపంచముపై ప్రాముఖ్యత నిచ్చెదనని ప్రకటించుకొనిన పిదప వారి ఆచరణలలో తమ నిజాయితిని మరియు వాగ్దానపు విశ్వాసాన్ని ప్రధర్శించనిచో అల్లాహ్ కు అట్టివారి అవసరం లేదు"
(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 71, 1985 ఇంగ్లాండ్)

కావున మనలో ప్రతి ఒక్కరు ఈ విషయంను ఎల్లప్పుడు గుర్తుంచుకొనవలసిన అవసరం ఎంతైనా గలదు. అదేవిధముగా ఈ వాక్యములో ధార్మిక విషయములో ప్రాపంచిక వస్తువులు ఎలాంటి ఆటంకములను కల్గించకూడదనే స్పష్టత గలదు. ధర్మము అనగానేమి ? ధర్మము అనగా అల్లాహ్ ఆజ్ఞలను అనుసరిస్తూ మన జీవితాలను కొనసాగించడం, మన ప్రతి ఉచ్చరణ ఆచరణలతో అల్లాహ్‌ను సంతోషపెట్టడం, దైవానుగ్రహం వలన జమాత్‌లోని అధికులు ధార్మిక విషయంలో ఆటంకం కల్గించే ప్రాపంచిక విషయాలను దూరం చేయుటకు ప్రయత్నించుచున్నారు. కాని అందరి ప్రయత్నం ఒకే విధముగా ఉండదనేది కూడ వాస్తవమే. ఎందుకనగా ఒక్కొక్కరి అవగాహన స్థితులు ఒక్కోరకంగా నుండును. అదే విదంగా ఇతర శక్తులు, సామర్ధ్యములు కూడ భిన్నంగా నుండును. ఐనను అల్లాహ్ తాలా మన సంకల్పంను తెలుసుకొను వాడు, అందుకే వారి సామర్ధ్యములకు అనుగుణముగా వారిని అనుగ్రహించును. కావున ఈ వాగ్దానమును నెరవేర్చుటకు ప్రాథమికంగా పావన సంకల్పం ఉండవలెను. అందులో ఎలాంటి ఆక్షేపణలు కపటములు ఉండకూడదు. ప్రాపంచిక విషయాలలో కూడ ఒక్కొక్కరి స్థోమత ఒక్కోరకముగా ఉండటంను మనము గమనిస్తూనే ఉన్నాము. కొందరి ప్రయత్నములు పరిమితమై ఉండును. ఎందుకనగా వారి అవగాహన శక్తి దానిని సాదించుటలో పరిమితమై ఉండును, లేదా కొన్ని సందర్భాలలో ఇతర అవసరములు వారికి ఆ సాధనలో ఆటంకం కల్గించడం వలన ఆ ప్రయత్నములు పరిమితమై ఉండును. కొందరి ప్రయత్నములు విస్తృతంగా ఉండును. మరియు సరైన విధానంలో జరుగును. ఏ లక్ష్యాన్ని సాధించాలనుకున్నారో వారి దృష్టి కేవలం దానిపైనే కేంద్రీకరించబడి ఉంటుంది. చివరికి వారు దానిని పూర్తిగా సాధించి తీరుతారు.

హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) కూడ ఈ విషయంను గూర్చి వివరించిరి. వాటి నుండి ప్రయోజనం పొందుతు వాటి ఆధారంగా ఇచట నేనుకొద్దిగా వివరించెదను. ప్రత్యేకించి సంఘటణల రూపంలో గలవు, పరిమిత స్థాయిలో చేయు ప్రయత్నములు, లక్ష్యసాధన కొరకు చేయు ప్రయత్నముల గూర్చి ఒక సాధారణ ఉదా॥ వారు ఇలా తెల్పిరి. ఎంత అత్యవసర పని ఎదురైనప్పటికిని, వారు నడుస్తూనే వారి దుస్తువులపై చాలా శ్రద్ధ చూపెదరు. వారి దుస్తువులు ముడతలు పడకూడదని, కోటు పై అసంధర్భ నూలు ప్రోగులు కన్పించకూడదని,లేదా కుట్లు ఏర్పడకూడదనే విషయాలపై శ్రద్ధ తీసుకొందురు. వారు త్వరగా ఎక్కడికైన వెళ్ళవలసినను, కొద్ది కొద్ది సమయానికి వారు దుస్తువులను సరి చేసుకొందురు. దీని మూలముగా త్వరగా చేరుకోవాలనే ఆర్భాటంలో మార్పులు వచ్చును. ఇవి కేవలం నాటి ఉదాహరణలే కావు, నేడు కూడ ఇలాంటి ఉదాహరణలు చోటు చేసుకుంటున్నాయి. మన ఆసియా ఖండంలో స్త్రీ, పురుషుల పరిస్థితులు ఎలా ఉండుననగా కొన్ని సందర్భాలలో వారి శ్రద్ధ అంతయు కేవలం వారి దుస్తువులపైనే ఉండును, ఐనప్పటికి కొందరిలో ఫ్యాషన్‌పై ఆసక్తి ఉన్నను, ఫ్యాషన్‌ను ఫాలో ఐనప్పటికి వారి ముందు ఏదైన లక్ష్యం ఉన్నచో వారు వారి ఫ్యాషన్‌ను విడిచి లక్ష్య సాధన కొరకు దుస్తువుల మేరుగులను ప్రక్కనపెట్టి శ్రమించవలసి వచ్చినచో శ్రమించెదరు, విశ్రమించే సమయంలో విశ్రమించెదరు, అవసరమైతే దుమ్ము దూళిలో కూడ పని చేయవలసినప్పుడు నిర్మొహమాటంగా పని చేయుదురు, ఎందుకు ? ఎందుకనగా వాస్తవానికి వారి సంకల్పం వారి లక్ష్య సాధనే, మనము దానిని సాదించవలెననే పట్టుదలే కారణములు, అందుకోసం వారు ఏ విషయాన్ని లెక్క చేయరు, ఖరీదైన కోటు, తెల్లని వస్త్రములు వారి సాధనలో ఆటంకం కల్గించవు.

ఈ విషయంను మరి కొంచెం వివరిస్తు జనులు తమ ఉద్దేశం కొరకు ఏ విధంగా ప్రపంచ కోరికలను త్యాగము చేయుదురో ఒక ఉదాహరణను హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) మరో చోట ఇలా వివరించిరి, ఇది ఇంగ్లాండ్ చరిత్రకు సంబంధించిన అంశం, చరిత్ర ఈ సంధర్భమును వివరించెను. సుమారు ప్రథమ ఎలిజిబెత్ రాణిగారు, వారికి 1558 లో కిరీటం లబించెను, సుమారు 45 సం॥ వరకు రాణిగా భాధ్యతలు నిర్వర్తించిరి, కీర్తి ప్రతిష్టలు పొందిన రాణి, వారి సమయంలోనే ఇంగ్లాండ్, పేరు ప్రఖ్యాతులకు పునాది గాంచినది, ఆ రాణిని గూర్చిన ప్రచారం ఏమిటనగా : వారి ఆస్థానములో కను విందు చేయు దుస్తువులు, విలువైన వస్త్రములతో అలంకారమైన వ్యక్తులను చూడాలనుకునే వారు, విలువైన, అందమైన దుస్తువులు దరించని వారికి ఆస్థానంలో ప్రవేశించే అనుమతి లేకుండెను, అందుకోసమే వారి చుట్టుప్రక్కల ఖరీదైన వస్త్రములు దరించువారు, అలంకార ప్రియులైన యువకులు ఎల్లప్పుడు వారి వెంట ఉండేవారు, ఒకసారి వారి సమీప బందువులతో దారివెంట వెళ్ళు చుండగా ఒక చోట బురద కన్పించెను, నేడు ఇచట పటిష్టమైన దారులు కలవు కాని, నాడు మట్టి దారులు మాత్రమే ఉండేవి, ఏమైనప్పటికి ఆమె వెళుచుండగా దారిలో బురద కన్పించెను, ఆ సమయంలోవారి వెంట ఇంగ్లాండ్‌కు చెందిన సముద్ర నౌకాయాన కమాండర్ ఇన్‌చీఫ్ ఉండిరి, అధిపతి, రాణిగారి సమీపుడు, విశ్వాసపాత్రుడు అలంకార ప్రియుడు, ఉన్నతమైన దుస్తువులు దరించేవారు, దారిలో బురదను చూసినప్పుడు అతడు దరించిన అతి విలువైన కోటు, కేవలం ఆస్తానంలో ప్రత్యేక సందర్భాలలో మాత్రమే దరించే కోటును విప్పి కొద్దిగానున్న ఆ బురదపై వేసెను, ఇంత విలువైన కోటును బురదపై వేయు దృశ్యం రాణిగారికి విచిత్రంగా కన్పించెను, ఆమె ఆశ్చర్యంతో అతనిని అడిగెను, ఆ కమాండర్ పూర్తి పేరు సర్ వాల్టర్ రిలే, రిలే ఏమి చేస్తున్నావు ? వెంటనే ఆ అధికారి రాణి గారి పాదము లేక చెప్పులకు బురద అంటడం కన్న రిలే కోటుకు బురద అంటడం ఇష్టమని సమాధానమిచ్చెను. అతని ఆ సమాధానం రాణి గారికి చాలా సంతృప్తినిచ్చెను. ఆ తరువాత ఆ అధికారికి బహుమానములు, కానుకలు పెరుగసాగెను, అతను ఉన్నత హోదా కు చేరుకొనెను. కాని తదుపరి జిమేజ్ ప్రథమును కాలంలో ఆ అధికారిని ద్రోహిగా పేర్కొంటు అతనికి మరణ శిక్ష విధించడం జరిగినది, ఏమైనప్పటికి అ అధికారి ఆ రాజు కాలంలో కూడ దేశ ప్రగతికి ఎన్నో కార్యక్రమములు చేపట్టెను. దక్షణ ఆఫ్రికాలో యుద్ధాలు చేసెను, ఐనప్పటికి అతను శిక్షించబడెను. (ఖుత్బాతే మహమూద్ 12, పుట 78, 79)

ఈ ఉదాహరణల ద్వార మనకు గుణపాఠం లభిస్తుంది, రిలే ఒక అధికారి ఐనప్పటికి, ఆ అతి విలువైన, ఘనత గల వస్త్రములు దరించినప్పటికి కూడ, రాణి విషయంలో అతని కోరికలన్నింటిని త్యజించడం జరిగినది, కేవలం ప్రపంచ రాణి ఆనందం కొరకు తమ కోరికలను త్యజించినచో, అతి విలువైన కోటును కూడ త్యాగం చేయుటకు సిద్దపడినచో, తన వేశాదారణలో మార్పు చేసుకున్నచో, మనము మన ధర్మము అభివృద్ధి కొరకు, ఇస్లాం వ్యాప్తి కొరకు, ధర్మము పటిష్టత, దాని స్థిరత్వం కొరకు, అంతేగాక మనలను సృష్టించిన దైవ సంతోషం కొరకు మనము ఎన్ని విధాల త్యాగాలు చేయవలెనో ఆలోచించుకొనవలెను.

రాణిపై రిలేకున్నంత ప్రేమైన మనకు మన లక్ష్య సాధనలో ఉండకూడదా ? ప్రాపంచిక రాజులను సంతృప్తి పరచిన పిదప కూడ చివరికి అతనికి అంతటి కఠినమైన శిక్ష విధించబడెను, కాని అల్లాహ్‌ను సంతృప్తి పరచి, అతని అనుగ్రహాన్ని పొంది మానవుడు ఈ ప్రపంచములో అతని బహుమానాలను పొందగలడు,అంతేగాక అతని అంతము శ్రేష్టమైనదిగానే ఉండును. మనము ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసినది ఏమనగా కేవలం లక్ష్యసాధన గొప్పదిగా, ఉన్నతమైనదిగా ఉండినచో సరిపోదు, దానిని సాధించుటకు త్యాగం మరియు అంకిత భావం కూడ దానికి దీటుగా ఉండవలెను, ఏరోజైతే మన ప్రపంచ కోరికలపై ధార్మికత ఆధిక్యతను సంతరించుకొనునో మనకు అల్లాహ్ అనుగ్రహం లభించును, అనగా మన ధర్మము ప్రపంచముపై ఆధిక్యత పొందాలి, అల్లాహ్ తాలా ప్రపంచ సాధనను వ్యతిరేకించలేదు, అల్లాహ్ నిషేదించని ప్రపంచపు ఏ వస్తువునైనా సాధించటంలో తప్పు లేదు, విలువైన దుస్తువులు దరించుట, ఆరోగ్యకరమైన ఆహారమును తీసుకొనుట, అందమైన భవనాలలో నివసించుట, వాటిని అలంకరించుకొనుట, వీటిలో ఏదియును అక్రమమైనవి కావు, ఇవన్నియు క్రమమైనవే, కాని ఈ వస్తువులు ఇస్లాం అభివృద్ధిలో ఆటంకాలైనచో ఇవన్నియు అక్రమమైనవి. ప్రజలు వివాహం చేసుకుంటారు, రూపురేఖలు సరిగా లేని అమ్మాయిని వివాహం చేసుకొనుము అని ఏ షరియా ఆదేశించడం లేదు, కాని ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లు కేవలం ప్రపంచ ప్రయోజనాలే కాక అమ్మాయి ధార్మిక స్థితిగతులను పరిశీలించుము అనునది కూడ అవసరమే.

(సహీ బుఖారీ, కితాబున్నికాహ్........)

మీ స్త్రీలు మీ ఆరాధనలలో ఆటంకులు కారాదు అని షరియా ఆదేశించుచున్నది, స్త్రీలు నమాజుల నుండి దృష్టి మరల్చు వారు కాకూడదు, ఒకవేళ మన యువతీ యువకులు ఈ విషయంను దృష్టి యందుంచుకొనినచో, వారి తల్లిదండ్రులు కూడ ధార్మికతకు ప్రాధాన్యతనిచ్చినచో గృహసమస్యలన్ని స్వయముగా పరిష్కారమగును, మరియు విశ్వాసికి గల లక్ష్య సాధన కూడ సాధ్యమగును, అల్లాహ్ అనుగ్రహంను కూడ పొందగలడు.

అదే విధముగా వస్త్రములు, ఖరీదైన వస్త్రములు దరించుటను నిషేదించలేదు, కాని ధార్మిక కార్యములకు ఆటంకం కలుగునంత శ్రద్ధ ఆ ఖరీదైన వస్త్రముల వైపు కనబర్చుటను నిషేదించబడినది, (10వ పేజిలో చదువుము)

# జుమా ప్రసంగము

ఇస్లాం ఆరంభకాలంలో కేవలం ఇద్దరు వ్యక్తులే ధైర్యవంతులుగా పేరుపొందారు. ఒకరు హజ్రత్ ఉమర్ రజి మరొకరు హజ్రత్ అమీరే హంజా రజి. వారు ఇరువురు ఇస్లాంను స్వీకరించిన తరువాత వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో "మనం ఇళ్ళలో దాపరికంగా నమాజ్ సల్పడం ఏమి బాగాలేదు. ఖానా కాబాలో మనకు కూడ హక్కు ఉన్నది. కావున మనం మన హక్కును ఎట్టి పరిస్థితులలో కూడ వదులు కోకూడదు. బాహ్యాముగా దేవున్ని ప్రార్థించుకోకుండా ఉండకూడదు." అని విన్నవించుకున్నారు.

ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేయాలనే సంకల్పంతో హజ్రత్ ఉమర్ రజి బయలుదేరిన విషయాన్ని మీరు వినే ఉంటారు. అబుజహల్ తమ జాతి ప్రజలలో ఒక రకమైన ప్రకటనను జారి చేశాడు. ఎవరైతే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను హత్యచేయుదురో వారు చాలా గొప్ప బహుమానమునకు, గౌరవమర్యాదలకు అర్హులవుతారనేది ఆ ప్రకటన సారాంశం.

హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి ఇస్లాంను స్వీకరించినప్పుడు ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మూడు సార్లు ఈ దుఆను చదివి ఉమర్ యదపై ఊదినారు. అల్లాహుమ్మ అఖ్రిజ్ మాఫి సదిరిహి మిన్ ఘిల్లిన్ వ అబ్‌దిల్‌హు ఇమానన్. అనగా ఓ అల్లాహ్! ఇతని మనస్సులో ఏ కొంచం ద్వేషం ఉన్న దానిని తొలిగించుము, ఆపై ఆచోటను విశ్వాసంతో నింపివేయుము. హుజూర్ (స) ఈ దుఆను మూడు సార్లు చదివారు.

మేము దైవ గృహము (ఖానా కాబా)లో హజ్రత్ ఉమర్ రజి ఇస్లాం స్వీకరించనంత వరకు నమాజ్ చదవలేక పోయేవారము. హజ్రత్ ఉమర్ రజి ఇస్లాం స్వీకరించిన తర్వాత వారు అవిశ్వాసులతో జగడమాడారు. కావున చివరికి వారు మమ్ములను వదిలిపెట్టినారు. అనంతరం మేము నమాజ్ చదవడం మొదలు పెట్టితిమి.

వలసదారులలో అందరికంటే మొట్ట మొదట మా వద్దకు వచ్చినవారు హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి. వారు బనూ అబ్దుద్దార్ వర్గీయులు. అనంతరం అంధులైన హజ్రత్ ఇబ్నె ఉమ్మే మక్తూమ్ రజి వచ్చిరి. వారు బనూ ఫహర్ వర్గీయులు. తర్వాత ఇరవై మందితో కలిసి హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి వచ్చిరి.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హయాంలో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ రజి అను ఒక అనుచరులుండిరి. దివ్య స్వప్నము ద్వారా అల్లాహ్ తఆలా వారికి అజాన్ నేర్పించెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి స్వప్నమును ఆధారంగా చేసుకొని ముస్లిములలో అజాన్‌ను జారీ చేసిరి. అనంతరం పవిత్ర ఖుర్‌ఆన్ దైవవాణి సైతం దానిని ధృవీకరించెను.

నేడు రమజాన్ చివరి జుమా. దీనిని రమజాన్ చివరి జుమాగా మాత్రమే భావించకండి. ఈ జుమా మన కొరకు భవిష్యత్తులో నూతన మార్గదర్శకాలకు నాంది కావలెను. రమజాన్‌లో మనకు ఏ విషయముల వైపు శ్రద్ధ కలిగినదో, ఏ సత్కార్యములు చేయుటకు అనుగ్రహము లభించినదో వాటిని రమజాన్ తర్వాత కొనసాగించుటకు మనము ప్రయత్నించవలెను. అంతేకాక వాటిలో అభివృద్ధి చెందవలెను.

అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు ప్రతి ఒక్కరి స్వీయ కర్మలు చాలా అవసరం. మన కర్మలే మనందరిని రక్షించును. ఒకరి బంధుత్వము లేదా వంశము ఎవరిని రక్షించదు. కనుక అనుక్షణం దుఆ చేస్తుండవలెను, తమ ధార్మిక లోపాలను గమనిస్తుండవలెను. ధర్మ ప్రగతి కొరకు చాలా దుఆలు చేయవలెను.

సాధారణంగా ముస్లిం సమాజము కొరకు కూడ దుఆ చేయండి. వీరు ఎటువైపు నడుస్తున్నారో, ఈ కాలపు ఇమామ్‌ను నిరాకరించి వీరు తమ ఇహపరలోకమును చెడగొట్టుకుంటున్నారు. అల్లాహ్ తఆలా వీరిని రక్షించుగాక! ఏది ఏమైనప్పటికి రమజాన్‌లో కూడ రమజాన్ తర్వాత కూడ మరల మరల దుఆలు చేస్తూ వుండుట మన కర్తవ్యము. అల్లాహ్ తఆలా అందరిని అనుగ్రహించుగాక!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 07 మే 2021, ( 07 హిజ్రత్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ ۔
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ۔
صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ ۔

హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్‌హు ప్రస్తావన కొనసాగుచున్నది. వారు ఇస్లాంను స్వీకరించు విషయంను గూర్చి వివరించడం జరుగుతుంది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు హజ్రత్ ఉమర్ రజి ఇస్లాంను స్వీకరించు అంశంను గూర్చి ఈ విధముగా తెల్పినారు: " హజ్రత్ ఉమర్ రజి ఇస్లాంను స్వీకరించనంత వరకు ఇస్లాంను తీవ్రముగా వ్యతిరేకించేవారు." అనగా ఇస్లాంను స్వీకరించనన్ని రోజులు నిరంతరం వ్యతిరేక కార్యక్రమాలు చేసేవారు. "ఒకరోజు వారి మనస్సులో ఈ సమస్యను శాశ్వతముగా పరిష్కరించుటకు ఈ ధర్మ స్థాపకుడినే ఎందుకు హతమార్చకూడదు? అనే ఆలోచన కల్గింది. ఈ ఆలోచన రావడంతోనే హజ్రత్ ఉమర్ రజి ఖడ్గంను చేతపట్టుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చుటకై ఇంట్లో నుండి బయటికి బయలుదేరాడు. మార్గ మధ్యలో "ఓ ఉమర్ ! నీవు ఎక్కడికి వెళ్ళుచున్నావు? అని ఎవరో ఒకరు వారిని ప్రశ్నించారు. అందుకు ఉమర్ రజి ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను హతమార్చుటకు వెళ్ళుచున్నాను అని సమాధానం ఇచ్చాడు. అప్పుడు ఆ వ్యక్తి నవ్వుచూ ముందు నీ కుటుంబసభ్యులను చక్కదిద్దుకో!. నీ సోదరి మరియు మీ బావగారు ఇరువురు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించారు అని అన్నాడు. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఇది అబద్ధం అని అన్నాడు. సమాధానముగా ఆ వ్యక్తి, ఐతే ఇంటికివెళ్ళి చూడు నీకే తెలుస్తుంది అని అన్నాడు. హజ్రత్ ఉమర్ రజి చెల్లెలి ఇంటికి వెళ్ళేసరికి తలుపులు మూసి ఉన్నాయి. ఇంట్లో ఒక అనుచరుడు వారికి ఖుర్‌ఆన్ పారాయణంను నేర్పుచున్నారు. ఉమర్ రజి తలుపును కొట్టాడు. లోపలి నుండి వారి బావగారు ఏవరు? అని అడిగారు. ఉమర్ రజి నేను ఉమర్ అని సమాధానం ఇచ్చాడు. హజ్రత్ ఉమర్ రజి వచ్చాడు అని తెలుసుకోగానే, ఉమర్ రజి ఇస్లాంను తీవ్రముగా వ్యతిరేకిస్తున్నందున వారి బావగారు ఖుర్‌ఆన్ పారాయణంను నేర్పుచున్న ఆ అనుచరుడిని ఎక్కడో ఒకచోట దాచిపెట్టాడు, అదే విధముగా ఖుర్‌ఆన్ కరీం ప్రతులను కూడ మరొకచోట దాచాడు. ఆపై తలుపులు తెరిచాడు. హజ్రత్ ఉమర్ రజి వారు ఇరువురు" అనగా చెల్లెలు మరియు బావ " ఇస్లాంను స్వీకరించారని తెలుసుకొని వచ్చాడు కావున లోనికి ప్రవేశించడంతోనే తలుపులు తీయడానికి ఎందుకింత ఆలస్యం అయినది? అని ప్రశ్నించాడు. అందుకు వారి బావ అప్పుడప్పుడు ఆలస్యం అవుతుంది కదా! అని మాత్రమే సమాధానం ఇచ్చారు. హజ్రత్ ఉమర్ రజి మాత్రం కారణం ఇదికాదు, ఏదో ప్రత్యేక కారణం వలనే ఆలస్యం చేశారు. మీరు ఆ సాబి మాటలు వింటున్నట్లుగా నాకు వినిపించినది అని అన్నాడు. (మక్కాకు చెందిన అన్యారాధులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను సాబి అని పిలిచేవారు.) ఉమర్ రజి బావగారు మాటను మార్చడానికి ప్రయత్నం చేశారు కాని అప్పటికే హజ్రత్ ఉమర్ రజికు బాగా కోపం వచ్చింది. అందుకని తమ బావనే కొట్టడానికి ముందుకు వచ్చాడు. కాని వారి చెల్లెలు తన భర్తపై ఉన్న ప్రేమ వలన వారి మధ్యలోకి అడ్డుగా వచ్చింది. ఒకవైపు హజ్రత్ ఉమర్ రజి కొట్టడానికి చేతిని పైకి ఎత్తినాడు కావున మరోవైపు అనుకోకుండా మధ్యలోకి తన చెల్లెలు రావడం జరిగింది ఫలితముగా తనను తాను అదుపు చేసుకోలేక బలంగా కొట్టే క్రమములో తన చెల్లెలి ముక్కపై గట్టిగా దెబ్బ తగిలింది. ముక్కు నుండి ఒక్కసారిగా రక్తం కారింది. హజ్రత్ ఉమర్ రజి అనుబంధాలకు గౌరవం ఇచ్చేవాడు. మహిళలపై చేయి చేసుకోవడం అరబ్ సాంప్రదాయానికి పూర్తి విరుద్ధం. కావున హజ్రత్ ఉమర్ రజి తన చెల్లెలినే కొట్టినందున అట్టి

చర్యను కప్పిపుచ్చుకోవడం కోసం సరే మంచిది, మీరు ఏమి చదువుచున్నారో నాకు కూడ చూపించండి అని అడిగాడు. సోదరి మాత్రం ఉమర్ రజి ఉద్వేగానికి గురవు తున్నాడని గ్రహించి, నీలాంటి వ్యక్తి చేతికి అంతటి పవిత్రమైన ప్రతులను నేను ఇవ్వలేను నీవు ఇక్కడి నుండి వెళ్ళిపో అని సమాధానం ఇచ్చింది. అందుకు హజ్రత్ ఉమర్ రజి అలాగైనచో నేను ఏమి చేయాలో చెప్పండి? అని అడిగాడు. అప్పుడు సోదరి ప్రక్కన నీళ్ళు ఉన్నాయి, ముందుగా నీవు వెళ్ళి స్నానం చేసిరా, ఆ తరువాత నీకు ఆ ప్రతులను ఇస్తాను అని అన్నది. హజ్రత్ ఉమర్ రజి వెళ్ళి స్నానం చేసి వచ్చాడు. సోదరి తాము చదువుచున్న ఖుర్ఆన్ ప్రతులను ఉమర్ రజిచేతికి అందించినది. వాస్తవానికి చూచుకున్నచో హజ్రత్ ఉమర్ రజి మనస్సులో ఒక మార్పు ఏర్పడింది. కావున ఆయా ప్రతులను పారాయణం చేయగానే వారి మనస్సు కరిగిపోయింది. వారు ఆ సూక్తుల పారాయణంను పూర్తిచేయగానే ఒక్కసారిగా అష్హదు అన్ లా ఇలాహ్ ఇల్లల్లాహు వ అష్హదు అన్న ముహమ్మదన్ రసూలుల్లాహ్ అని పలికినారు. ఈ పదాల ఉచ్చరణ వినగానే హజ్రత్ ఉమర్ రజికు భయపడి దాచుకున్న ఆ అనుచరుడు కూడ బయటికి వచ్చారు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి ప్రస్తుతం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎక్కడ ఉన్నారు? అని అడిగారు. ఆ కాలంలో తీవ్ర వ్యతిరేకతల వలన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇళ్ళు మార్చుతూ ఉండేవారు. అందుకు ఆ అనుచరుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్తుతం దారే అర్ఖమ్‌లో ఉన్నారు అని సమాధానం ఇచ్చారు. వెంటనే హజ్రత్ ఉమర్ రజి ఖడ్గాన్ని పట్టుకొని దారేఅర్కమ్ వైపు బయలు దేరారు. మరోవైపు సోదరి మనస్సులో అక్కడికి వెళ్ళి ఏదైన చెడు తలపట్టునా అని తీవ్రముగా ఆందోళన చెందసాగింది. అందుకు తన సోదరుడికి అడ్డుపడి అక్కడి వెళ్ళి ఎలాంటి చెడు తలపెట్టనని నాతో వాగ్దానం చేయనంత వరకు నేను ఇక్కడి నుండి ముందుకు సాగనివ్వను అని పట్టుబట్టినది. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఎలాంటి చెడును తలపెట్టనని పటిష్టమైన వాగ్దానం చేశారు. హజ్రత్ ఉమర్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉన్నటు వంటి దారే అర్కమ్‌కు చేరుకొని తలుపును కొట్టారు. ఆ సమయంలో అనుచరులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి కూర్చున్నారు, ధార్మికబోధనలు జరుగుచున్నవి. అనుచరులు ఎవరు? అని అడిగారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి నేను ఉమర్‌ను అని సమాధానం ఇచ్చారు. అందుకు అనుచరులు ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! తలుపులు తెరువకూడదు. తెరిచినచో బహుశ ఏదేని దుశ్చర్యకు పాల్పడవచ్చును అని తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. హజ్రత్ హంజా రజి కూడ కొన్ని రోజుల క్రితమే ఇస్లాంను స్వీకరించారు. పైగా వారిలో సైనికస్వభావ ఆహబావాలు ఉండేవి. అందుకు వారు అనుచరులతో మీరు తలుపులు తీయండి అతడు ఏమి చేస్తాడో నేను కూడ చూస్తాను అని అన్నారు. అందుకని ఒక వ్యక్తి తలుపులు తెరిచాడు. హజ్రత్ ఉమర్ రజి ముందుకు కదులుతూ దారే అర్కమ్‌లోకి ప్రవేశించారు. వారిని చూస్తూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ ఉమర్! నీవు ఎంత కాలం ఇలా వ్యతిరేకిస్తూనే ఉంటావు అని ప్రశ్నించారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఓ రసూలుల్లాహ్ ! సల్లల్లాహు అలైహి వసల్లం నేను వ్యతిరేకించుటకు రాలేదు, నేను కేవలం మీ శిష్యరికంను స్వీకరించుటకు వచ్చాను అని విన్నవించుకున్నారు. ఒక గంట క్రితం వరకు ఉమర్ రజి ఇస్లాంకు బద్ధశత్రువుగా ఉండెను. పైగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చుటకు ఇంటి నుండి బయలుదేరాడు. కాని ఒక్క క్షణంలోనే ఒక మహోన్నతమైన విశ్వాసుడిగా మారిపోయారు. హజ్రత్ ఉమర్ రజి మక్కా నాయకుల కుటుంబాలకు చెందినవాడు కాకపోయినను, వారికి ఉన్నటువంటి ధైర్యసహాసాల వలన యుక్తవయస్సు నుండే ఇతరులపై ప్రభావశీలుడిగా కొనసాగుతు వచ్చారు. కావున వారు ఇస్లాంను స్వీకరించగానే అనుచరులు ఆనందంతో ఒక్కసారిగా దేవుని కొనియాడుచూ నినాదాలు చేశారు. అప్పటికే నమాజ్ సమయమైనది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ చదువించుటకు సిద్దమవుచున్నారు. రెండు గంటల క్రితం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చాలని ఇంటి నుండి బయలుదేరిన ఉమర్ రజి రెండవ సారి ఖడ్గమును చేతపట్టుకొని ఓ రసూలుల్లాహ్! దేవుని ప్రవక్త మరియు వారి అనుచరులు దాపరికంతో నమాజ్ సల్పడం, అన్యారాధులు మక్కా నగరంలో విచ్చలవిడిగా తిరగడం ఎలా సాధ్యమవుతుంది?. ఖాన కాబాలో నమాజ్ సల్పకుండా ఎవరు అడ్డుకుంటారో నేను కూడ చూస్తాను అని విన్నవించుకున్నారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీలో చాలా ఉత్తేజం ఉన్నది. కాని ఇప్పుడు ఉన్నటు వంటి పరిస్థితుల దృష్ట్యా మనం అలా బాహ్యముగా నమాజ్ చేయడం సరికదు అని నచ్చజెప్పారు.''

(తఫ్సీరే కబీర్ సంపుటి 6, పుట 141-143).

కాని ఆ తరువాత ముందుగా తెల్పబడినట్లుగా ఖానకాబాలో నమాజ్ సల్పినారు. ఈ విషయాన్ని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు కూడ ఈ విధముగా తెల్పినారు: ఇస్లాం ఆరంభకాలంలో కేవలం ఇద్దరు వ్యక్తులే ధైర్యవంతులుగా పేరుపొందారు. ఒకరు హజ్రత్ ఉమర్ రజి మరొకరు హజ్రత్ అమీరే హంజా రజి. వారు ఇరువురు ఇస్లాంను స్వీకరించిన తరువాత వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఈ విధముగా విన్నవించుకున్నారు. ఇలా మనం ఇళ్ళలో దాపరికంగా నమాజ్ సల్పడం ఏమి బాగాలేదు. ఖానా కాబాలో మనకు కూడ హక్కు ఉన్నది. కావున మనం మన హక్కును ఎట్టి పరిస్థితులలో కూడ వదులు కోకూడదు. బాహ్యాముగా దేవున్ని ప్రార్థించుకోకుండా ఉండకూడదు. అప్పుడు ముందు నుండి అవిశ్వాసులకు ఎలాంటి విద్రోహచర్యలకు పాల్పడుటకు అవకాశంను కల్పించకుండా జాగ్రతగా వస్తున్నటు వంటి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖానా కాబాలో నమాజ్ సల్పుటకు బయలుదేరారు. ఆ సమయంలో హుజూర్ (స)కు ఒకవైపు హజ్రత్ ఉమర్ రజి ఖడ్గమును చేతపట్టుకొని ఒక వరుసలో నడుస్తుండగా మరోవైపు హజ్రత్ హంజా రజి కూడ ఖడ్గమును చేతపట్టుకొని మరొక వరుసలో బయలుదేరారు. అలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖానా కాబాలో బహిరంగముగా సామూహికముగా నమాజ్ సల్పినారు.

(ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 23, పుట 10).

హజ్రత్ ఉమర్ రజి ఇస్లాం స్వీకరించాడనే విషయం తెలియగానే ఖురైషులు ఆగ్రహానికి గురయ్యారు. ఆ ఆగ్రహంలోనే వారు హజ్రత్ ఉమర్ రజిను ముట్టడించారు. హజ్రత్ ఉమర్ రజి బయటికి రాగానే వారి చుట్టు ముట్టు ఒక పెద్ద సమూహం గుమికూడింది. కొందరు ఆవేశపరులు వారిపై దాడి చేయుటకు కూడ ప్రయత్నించారు. కాని హజ్రత్ ఉమర్ రజిఎంతో ధైర్యముగా వారిని ఎదురించుటకు అక్కడే నిలబడ్డారు. చివరికి ఆ సమయంలోనే మక్కాకు చెందిన ఒక ముఖ్య నాయకుడు ఆస్ బిన్ వాయిల్ అక్కడికి చేరుకున్నాడు. అక్కడ గుమికూడి ఉండడాన్ని చూసి ఒక నాయకుడి వలే గంభీరముగా ఏమి జరిగింది? అని అడిగారు. అందుకు ప్రజలు ఉమర్ రజి సాబి అయినాడు అని తెలిపారు. అప్పుడు ఆ నాయకుడు సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ అయితే మాత్రం ఇంతగా గుమికూడవలసిన అవసరం ఏమి వచ్చింది? అని హెచ్చరిస్తూ తాను ఉమర్ రజికు అభయం ఇస్తున్నట్లు ప్రకటించాడు. ఆ ప్రకటన తరువాత అరబీ సాంప్రదాయం మేరకు అక్కడి ప్రజలకు మౌనంధరించడం తప్ప మరోమార్గం కనిపించలేదు. ఆ తరువాత వారు అక్కడి నుండి నెమ్మది నెమ్మదిగా వెళ్ళిపోయారు. ఆ తరువాత కొన్ని రోజుల వరకు హజ్రత్ ఉమర్ రజి ప్రశాంతముగానే ఉన్నారు. ఎందుకనగా ఆస్ బిన్ వాయిల్ అభయం వలన ప్రజలు వారిని ఏమి అనేవారు కాదు. కాని ఆ స్థితిని హజ్రత్ ఉమర్ రజి చాలా రోజుల వరకు భరించలేక పోయారు. ఎక్కువ రోజులు గడవక ముందే హజ్రత్ ఉమర్ రజి ఆస్ బిన్ వాయిల్ వద్దకు చేరుకొని నేను నీ అభయం నుండి బయటికి వస్తున్నాను అని తెలిపారు. హజ్రత్ ఉమర్ రజి మరల ఇలా తెలిపారు. ఆ ప్రకటన తరువాత నేను మక్కాలోని వీధులలో ముందుగా కొట్టబడేవాడిని, ఆ తరువాత నేను కొట్టేవాడిని. అనగా తగాదలు, గొడవలు జరుగుతుండేవి. అయినా కూడ హజ్రత్ ఉమర్ రజి ఎవరి ముందు కూడ తమ తలను దించేవారు కాదు. (సీరత్ ఖాతమున్నబియ్యీన్, హజ్రత్ సాహెబ్జాదాహ్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి పుట 159).

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎంత మంది శత్రువులు ఉండేవారో చూడండి. కాని తరువాత వారిలో ఎలాంటి మార్పు వచ్చిందో కూడ చూడండి. కేవలం వారు సంస్కరించబడడమే గాకుండా ఆధ్యాత్మికముగా కూడ ఎంతటి ఉన్నత స్థాయికి చేరుకున్నారనగా వారిని గుర్తించడం కూడ కష్టతరమే అవుతుంది. అనగా పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. వీరు వారేనా అని గుర్తించలేక పోబడేవారు. హజ్రత్ ఉమర్ రజి ఇస్లాం మరియు ముసల్మానులకు వ్యతిరేకముగా పట్టుదలతో కూర్చొని ఉండేవారు. కాని వారికి ఇస్లాంను స్వీకరించు భాగ్యం లభించగానే ప్రాపంచిక ప్రయోజనాలను గాలికి వదిలివేసి రాత్రింభవళ్ళు ఇస్లాంకు సేవ చేయుటలోనే నిమగ్నమై పోయారు. (తఫ్సీరే కబీర్ సంపుటి 7, పుట 45)

ఇక్కడ ధార్మిక ప్రయోజనాల కోసం ప్రాణాలను కూడ పణంగా పెట్టేవారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హజ్రత్ ఉమర్ రజిఇస్లాంను స్వీకరించు అంశంను గూర్చి తెల్పుచూ ఇలా అన్నారు: హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్‌హుతో ఎంతటి ప్రయోజనం చేకూరిందో చూడండి. ఒకానొక సమయంలో వీరు విశ్వసించలేదు. నాలుగు సంవత్సరాల వరకు మౌనంగానే ఉన్నారు. ఇందులోని ఆంతర్యమును అల్లాహ్ తాలాయే బాగుగా ఎరుగును. రసూలుల్లాహ్ సల్లల్లాహు

అలైహి వసల్లంను హతమార్చుటకు ఒక ధైర్యవంతుడు కావాలని అబూజహల్ ఒకరి కోసం అన్వేషించసాగాడు. ఆ కాలంలో హజ్రత్ ఉమర్ రజి చాలా ధైర్య సాహసాలు కల్గినవాడు. ప్రాచుర్యం పొందినవాడు, అందరి మన్ననలు గలవాడు. తాను ఆలోచించుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేయు బాధ్యతను తమ భుజాలపై వేసుకున్నాడు. అట్టి ఒప్పందంపై హజ్రత్ ఉమర్ రజజి మరియు అబూజహల్‌లు సంతకాలు కూడ చేసుకున్నారు. ఒకవేళ ఉమర్ రజి హతమార్చినచో ఉమర్ రజికు ఇంత పెద్దమొత్తంలో నగదును బహుమతిగా ఇవ్వబడును అని నిర్ణయించుకున్నారు. మరల ఇలా తెలిపారు: దేవుని అద్భుత మహిమను చూడండి. ఆ ఉమర్ రజి ఒకనోక సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చుటకు బయలుదేరుతాడు. కాని ఇస్లాంను స్వీకరించిన తరువాత మరోక సందర్భములో ఇస్లాం కొరకు స్వయముగా అమరుడవుతాడు. అది ఎంతటి ఆశ్చర్యకర కాలమో చూడండి. మొత్తానికి ఆ కాలంలో తాను హతమార్చుతానని ఒప్పందం చేసుకున్నాడు. ఆ ఒప్పందం తరువాత వారు హుజూర్ (స)ను గూర్చి తెలుసుకోవడం, వెదకడం వంటి కార్యక్రమాలు రాత్రివేళలో చేపట్టేవాడు. అనగా రాత్రివేళలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎక్కడ ఒంటరిగా కనిపిస్తారు? ఎప్పుడు అవకాశం దొరుకుతుంది? ఒంటరిగా దొరికినచో హతమార్చెదను అని ఆవకాశం కోసం ఎదురు చూసేవాడు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటరిగా ఎక్కడ దొరుకుతారు? అని ప్రజలను అడిగి తెలుసుకునేవారు. అందుకు ప్రజలు అర్థ రాత్రి గడిచిన తరువాత ఖానా కాబాకు చేరుకొని నమాజ్ సల్పుతుంటారు అని సమాచారంను ఇచ్చారు. హజ్రత్ ఉమర్ రజి ఆ విషయాన్ని విని చాలా ఆనందించాడు. ఆ క్రమంలోనే ఖానా కాబాలోకి చేరుకొని దాక్కున్నాడు. కొంత సమయం గడిచిన తరువాత అడవిలో నుండి లా ఇలాహ్ ఇల్లల్లాహ్ అనే పదాలు వినపడ సాగాయి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంయే ఆ పదాలను ఉచ్చరిస్తూ వస్తున్నారు. ఆ అలికిడి విని, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అటువైపే వస్తున్నారని గ్రహించి హజ్రత్ ఉమర్ రజి ఇంకా జాగ్రతగా దాచుకున్నాడు. పైగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సజ్దాలోకి వెళ్ళగానే హుజూర్ (స) శుభప్రదమైన తలను వారి(స) మొండం నుండి వేరుచేయాలని సంకల్పించి అక్కడే నక్కి నక్కి కూర్చున్నాడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రావడంతోనే నమాజ్ ప్రారంభించారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. ఆ తరువాత జరిగిన ఘటనను హజ్రత్ ఉమర్ రజియే స్వయముగా ఈ విధముగా వివరించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సజ్దాలో ఎంతగా రోధిస్తూ దుఆలు చేశారనగా, నాలో భయం పుట్టింది. ఆ క్రమంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సజద లక రూహి వ జనాని అని దుఆ చేశారు. అనగా ఓనా దేవుడా! నా ఆత్మ మరియు నా మనస్సు రెండు నీకు సజ్దా చేయుచున్నాయి అని విన్నవించుకున్నారు. హజ్రత్ ఉమర్ రజి మరల ఇలా తెలిపారు. ఆ దుఆలను వినగానే నా మనస్సు కరిగిపోయింది. చివరికి ఆ సత్యభయంతో నా చేతిలో ఉన్నటు వంటి ఖడ్గం జారి క్రిందపడిపోయింది. నేను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆ స్థితిని చూసి వీరు సత్యవంతులు, వీరు తప్పకుండా ఒకరోజు సఫలీకృతులవుతారు అని అర్థం చేసుకున్నాను. కాని వ్యామోహభరిత ఆత్మ చాలా చెడ్డది. పదే పదే చెడును ప్రోత్సహించేది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ చదువుకొని వెళ్ళుచుండగా నేను వారిని అనుసరించాను. నా పాదాల చప్పుడును హుజూర్ (స) గమణించారు. అర్థరాత్రి వేళ ఎవరు? అని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రశ్నించారు. అందుకు నేను ఉమర్‌ను అని సమాధానం ఇచ్చాను. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ ఉమర్! నీవు నన్ను రాత్రివేళలో వీడడం లేదు, పగటి వేళలో వీడడం లేదు అని అన్నారు. ఆ సమయంలో నాకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆత్మ పరిమళపు సువాసన వీచింది. కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శపిస్తారు అనే విషయాన్ని నా ఆత్మ పసిగట్టింది. అందుకని నేను ఓ హుజూర్ (స)! నన్ను శపించకండి అని అభ్యర్థించు కున్నాను. హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. ఆ సమయం, ఆ క్షణంలో నేను ఇస్లాం వైపు ప్రేరేపితుడినైనాను. మొత్తానికి అల్లాహ్ తాలా చివరికి నాకు ఇస్లాంను స్వీకరించు భాగ్యమును కల్పించాడు. అలా నేను ముసల్మానడినైపోయాను. ”

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 180-181).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరొక కథనాన్ని ఆధారము చేసుకొని ఈ విషయాన్ని తెలియపరిచారు. ఇది తరువాత కాలంలో తెలియపరిచారు. ఇందులో ఒకటి రెండు పదాలు అధికముగా గలవు, పైగా ఫలితాన్ని కూడ కొంత మేరకు వివరముగా తెలియజేశారు. వారు (అ) ఇలా తెలిపారు: “ఇస్లాంను స్వీకరించుటకు ముందు హజ్రత్ ఉమర్ రజి అబూజహల్‌తో ఎక్కువగా కలిసి మెలసి ఉండేవాడు. ఒక కథనములో ఈ విధముగా కూడ వ్రాసి యున్నది. ఒకానొక సందర్భములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితాన్నే నామరూపాలు లేకుండా చేయాలని ఒక వ్యూహాన్ని రచించాడు. ఇందుకోసం కొంత నగదును బహుమతిగా ప్రకటించాడు. ఆ కార్యము కొరకు హజ్రత్ ఉమర్ రజి ఎన్నుకోబడ్డారు. కావున వారు తమ ఖడ్గాన్ని పదును చేసుకొని అవకాశం కోసం ఎదురు చూడసాగారు. అర్థరాత్రి గడిచిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖానా కాబాలో నమాజ్ సల్పుతారనే విషయం తెలిసింది. అందుకని వీరు ఖానాకాబాలోకి ప్రవేశించి దాక్కునేవవారు. పైగా అడవి వైపు నుండి **లా ఇలాహ్ ఇల్లల్లాహ్** అనే శబ్దాలు వినబడుతాయి అని కూడ విన్నారు. అలా ఆ శబ్దాలు వినిపిస్తూ దగ్గరికి రాసాగాయి. మొత్తానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖానా కాబాలోకి చేరుకొని నమాజ్‌ను ప్రారంభించారు. హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. హుజూర్ (స) సజ్దాలో ఎన్ని దుఆలు చేశారనగా, వాటి వలన నాకు ఖడ్గంతో దాడి చేయుటకు ధైర్యం చాలలేదు. అలా నమాజ్‌ను పూర్తి చేసిన తరువాత వారు (స) ముందు ముందుగా వెళ్ళు చున్నారు. నేను వెనకాలే వెళ్ళుచున్నాను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు నా పాదాల చప్పుడు వినిపించింది. ఎవరు? అని హుజూర్ (స) అడిగారు. అందుకు నేను ఉమర్‌ను అని సమాధానం ఇచ్చాను. అప్పుడు హుజూర్ (స) ఓ ఉమర్ ! నీవు నన్ను రాత్రివేళలో వదిలి పెట్టడం లేదు, పగలు కూడ వదిలి పెట్టడం లేదు అని అన్నారు. హజ్రత్ ఉమర్ రజి మరల ఇలా తెలిపారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నోటి నుండి వెలువడిన ఈ పదాలు బహుశా నన్ను శపిస్తారు అనే భయాన్ని కల్గించాయి. అందుకే నేను ఓ హజ్రత్ ! ఈ రోజు తరువాత నేను ఎన్నడు కూడ మీకు ఏలాంటి ఇబ్బందిని కల్గించను అని విన్నవించు కున్నాను. అరబ్‌లలో వాగ్దానానికి చాలా కట్టుబాటు ఉంటుంది. అందుకోసమే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ వాగ్దానాన్ని నమ్మినారు. కాని వాస్తవానికి హజ్రత్ ఉమర్ రజి ఇస్లాంను స్వీకరించు సమయం దగ్గర పడుచుండెను. ఈ విషయాలు గత కథనాల కంటే కొంచం భిన్నముగా ఉన్నాయి. మరోవైపు అల్లాహ్ తాలా ఉమర్‌రజిను చెడిపోనివ్వడు అనే ఆలోచనలు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనస్సులో కలుగసాగాయి. మొత్తానికి చివరికి హజ్రత్ ఉమర్ రజి ముసల్మానుడైనాడు. ఫలితముగా అబూజహల్ మరియు ఇతర ఇస్లాం వ్యతిరేకులతో ఉన్నటు వంటి మిత్రుత్వం, అనుబంధాలు ఒక్కసారిగా తెగిపోయాయి. వారి స్థానంలో మరొక నూతన మిత్రుత్వం లభించినది. హజ్రత్ అబూబకర్ రజి మరియు ఇతర అనుచరులు రజి వారికి మిత్రులైనారు. ఆ తరువాత వారు ఎన్నడు కూడ గతంలో అన్యారాధులతో ఉన్నటు వంటి సంబంధాలను గూర్చి ఆలోచించలేదు.

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 340)

మరొక సందర్భములో కూడ హజ్రత్ ఉమర్ రజి ఇస్లాంను స్వీకరించు అంశంను గూర్చి కొన్ని పదాల హెచ్చుతగ్గులతో ఈ విధముగా తెలియజేశారు. వారు (అ) ఇలా తెలిపారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేయాలనే సంకల్పంతో హజ్రత్ ఉమర్ రజి బయలుదేరిన విషయాన్ని మీరు వినే ఉంటారు. అబూజహల్ తమ జాతి ప్రజలలో ఒక రకమైన ప్రకటనను జారి చేశాడు. ఎవరైతే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను హత్యచేయుదురో వారు చాలా గొప్ప బహుమానమునకు, గౌరవమర్యాదలకు అర్హులవుతారనేది ఆ ప్రకటన సారాంశం. హజ్రత్ ఉమర్ రజి ఇస్లాంను స్వీకరించుటకు ముందు అబూజహల్‌తో ఈ విషయంలో ఒప్పందం చేసుకున్నాడు. ఆపై హుజూర్ (స)ను హత్యచేయుటకు సిద్ధమైయ్యాడు. అందుకని ఒక అద్భుత అవకాశం కోసం ఎదురుచూడసాగెను. సమాచారం అడిగి తెలుసుకోగా, అర్థరాత్రి దాటిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖానా కాబాలో నమాజ్ సల్పుటకు వస్తారని తెలిసింది. ఆ సమయాన్నే అద్భుత అవకాశంగా భావించిన ఉమర్ రజి సాయంత్రం వేళనే ఖానా కాబాలోకి చేరుకొని దాక్కున్నాడు. అర్థరాత్రి దాటిన తరువాత అడివిలో నుండి లా ఇలాహ్ ఇల్లల్లాహ్ అనే పదాల ఉచ్చరణ వినిపించసాగింది. కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సజ్దా చేయుచున్నప్పుడు సజ్దాలోనే తలను నరకివేయాలని భావించు కున్నాడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో బాధతో సజ్దాలో దుఆలు చేయడం ప్రారంభించారు. మరియు సజ్దాలో ఎంత గొప్ప అల్లాహ్‌ను తాలాను ప్రశంసించారనగా వాటిని విన్న ఉమర్ రజి మనస్సు కరిగిపోయింది. ఫలితముగా అతని ధైర్యమంతయు కనుమరుగైపోయింది, వారి చేయి హత్యోదాంతానికి బలహీన పడిపోయింది. ఆ సమయంలో హజ్రత్ ఉమర్ రజి మనస్సులో కల్గిన సున్నితత్వంను గూర్చి మరల వారు ఇలా తెలిపారు. నమాజ్ పూర్తి చేసుకున్న తరువాత ఆం

హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటికి బయలు దేరారు. హజ్రత్ ఉమర్ రజి కూడ వెంబడించ సాగారు. అడుగుల చప్పుడు విని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరిస్తున్నది ఎవరు? అని అడిగి తెలుసుకున్నారు. ఆపై వారితో ఓ ఉమర్! నీవు నన్ను అనుసరించడం వదిలి వేయవా? అని అడిగారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి హుజూర్ (స) ఎక్కడ శపిస్తారో అనే భయంతో ఓ హుజూర్ ! నేను మిమ్ములను హత్యచేయాలనే ఆలోచనను వదిలి వేశాను. కావున మీరు నన్ను శపించకండి అని ప్రాధేయపడ్డారు. మరల హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు: ఆ రాత్రియే మొదటిసారిగా నాలో ఇస్లాం పట్ల ప్రేమ, గౌరవాలు ఏర్పడ్డాయి.

(మల్ఫూజాత్ సంపుటి 7, పుట 61)

ఇప్పుడు నేను మూడు విభిన్న కథనాలను మీ ముందు చదివి వినిపించాను. మొదటిది జనవరి 1901 నాటి ఆధారం, రెండవది ఆగష్టు 1902 నాటి ఆధారం, మూడవది జూన్ 1904 నాటి ఆధారం లేదా 1907 నాటి ఆధారం. కాని ఈ మూడు కథనాలలో రాత్రివేళ ఖానా కాబాలో దాడిచేయాలనే సంకల్పంను గూర్చి తెలియజేయడం జరిగింది. ఆ తరువాత వ్యామోహభరిత ఆలోచనలకు ప్రేరేపితుడై బహుశా పగటి వేళలో కూడ తిరగడం ప్రారంభించ వచ్చును. ఫలితముగా సాధారణముగా ప్రస్తవించుకునే అన్న చెల్లెల మధ్యలో జరిగిన ఘటన సంభవించి ఉండ వచ్చును. మొత్తానికి వారు మూడు సార్లు తెలిపిన విషయమేమనగా, వారు (అ) వ్యామోహభరిత ఆత్మను గూర్చి కూడ ప్రస్తావించారు. కావున ఒకానొక సందర్భములో మరల ఉత్సాహం కల్గవచ్చును. అందుకే బహుశా వారు బయటికి వచ్చి ఉంటారు. పై రెండు కథనాలలో ఒక విషయాన్ని మాత్రం ఖచ్చితముగా పేర్కొన్నారు. ఆ విషయమేమనగా, సోదరి మరియు బావల విషయంలో జరిగిన విషయం. రాత్రివేళ హత్యచేయు ఘటన, ఇవన్నియు అబూజహల్ రెచ్చగొట్టడం మరియు బహుమానంను ప్రకటించడం వలనే చోటు చేసుకున్నాయి. హజ్రత్ ఉమర్ రజి అలా సంకల్పించు కున్నారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి వసల్లం ఇలా తెల్పుచున్నారు: "అబూజహల్‌ను ఫిర్‌ఔన్‌తో పోల్చడం జరిగింది. కాని నా దృష్టిలో అతడు ఫిర్‌ఔన్ కంటే చాలా నీచుడు. ఫిర్‌ఔన్ చివరికైన **ఆమంతు అన్నహు లా ఇలాహ ఇల్లల్లజి ఆమంతు బిహి బనూ ఇస్రాయిలా** (యూనుస్: 91) అని ప్రకటించాడు. కాని ఇతడు మాత్రం చివరి వరకు విశ్వసించలేదు. మక్కాలో చోటు చేసుకున్న అల్లరులు, అలజడులకు కారణం ఇతడే. పైగ గర్వితుడు, స్వార్థపరుడు, గౌరవం, వైభవంను ఆశించువాడు. ఇతని అసలు పేరు కూడ ఉమర్‌యే. మక్కాలో ఇద్దరు ఉమర్‌లు ఉండేవారు. దేవుని విజ్ఞత ఒక ఉమర్‌ను స్వీకరించగా, మరొక ఉమర్‌ను దూరం కొట్టినది. అతడి ఆత్మ నరకంలో మండుతుంది కావచ్చును. కాని హజ్రత్ ఉమర్ రజి తన మొండి వైఖరిని వీడడం వలన ఒక గొప్ప చక్రవర్తిగా కీర్తించబడ్డారు.

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 247).

హజ్రత్ ఇబ్నే ఉమర్ రజి ఈ విధముగా ఉల్లేఖించారు. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి ఇస్లాంను స్వీకరించినప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మూడు సార్లు ఈ దుఆను చదివి ఉమర్ యదపై ఊదినారు. అల్లాహుమ్మ అఖ్రిజ్ మాఫి సద్‌రిహి మిన్ ఘిల్లిన్ వ అబ్‌దిల్‌హు ఇమానన్. అనగా ఓ అల్లాహ్! ఇతని మనస్సులో ఏ కొంచం ద్వేషం ఉన్న దానిని తొలిగించుము, ఆపై ఆచోటను విశ్వాసంతో నింపివేయుము. హుజూర్ (స) ఈ దుఆను మూడు సార్లు చదివారు.

(అల్ ఇస్తియాబ్ ఫి మాఅరుఫతుస్సహాబ సంపుటి 3, పుట 237, బాబ్ ఉమర్ బిన్ ఖత్తాబ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)

హజ్రత్ ఉమర్ రజి ఇస్లాంను స్వీకరించుటకు ముందు గడిపిన జీవితాన్ని కూడ చూశాము. హజ్రత్ ఉమర్ రజి ఇస్లాంను స్వీకరించుటకు ముందు ముసల్మానులను చాలా తీవ్రముగా వ్యతిరేకించేవాడు. కాని తరువాత వారు ఇస్లాంను స్వీకరించినప్పుడు వారు ఇస్లాంను స్వీకరించడం ముసల్మానుల విజయానికి, ముసల్మానుల ఇబ్బందులు దూరం కావాడానికి దోహదముగా నిలిచింది. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి ఇలా తెలిపారు: హజ్రత్ ఉమర్ రజి ఇస్లాంను స్వీకరించునంత వరకు మేము బహిరంగముగా అల్లాహ్ తాలాకు నమాజ్ సల్పలేదు.

(అల్ అసాబ ఫిత్తమీజుస్సహాబ, సంపుటి 4, పుట 484, జికర్ ఉమర్ బిన్ ఖత్తాబ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2005)

అబ్దుర్రహ్మాన్ బిన్ హారిస్ ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు: నేను ఇస్లాంను స్వీకరించిన నాటి రాత్రి మక్కా ప్రజలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అందరి కంటే ఎక్కువగా ఎవరైతే వ్యతిరేకిస్తున్నారో వారికే నేను ఇస్లాం స్వీకరించిన విషయాన్ని ముందుగా తెలియజేయాలని భావించు కున్నాను. హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు: నేను ఆలోచించగా అతడు అబూజహల్ అని తెలిసింది. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఉదయం కాగానే అతని ఇంటికి చేరుకొని ఇంటి తలుపును కొట్టడం ప్రారంభించారు. మరల ఉమర్ రజి ఇలా తెలిపారు: అందుకు అబూజహల్ బయటికి వచ్చి నాతో ఓ నా సోదరి కుమారుడా! నీకు స్వాగతం అంటూ నన్ను ఆహ్వానించాడు. అబూజహల్ హజ్రత్ ఉమర్ రజిను ఓనా సోదరి కుమారుడా! నీకు స్వాగతం, ఏం పని మీద వచ్చావు? అని అడిగాడు. హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు: అందుకు నేను అబూజహల్‌తో "నేను అల్లాహ్ మరియు అతని ప్రవక్తను విశ్వసించాను, పైగా వారు తీసుకవచ్చిన దానిని బల పరిచాను" అని అన్నాను. హజ్రత్ ఉమర్ రజిఇలా తెలిపారు: ఈ విషయం వినగానే అబూజహల్ తలుపులు మూసుకొంటూ "అల్లాహ్ నిన్ను మరియు నీవు తీసుకవచ్చిన సందేశాన్ని నాశనం చేయుగాకా! "అని అన్నాడు. (సీరత్ ఇబ్నే హష్షామ్, పుట 162, జికర్ ఇస్లాం ఉమర్ బిన్ ఖత్తాబ్, దార్ ఇబ్నే హజమ్ బెహ్‌రూత్ 2009)ఇవి అబూజహల్ పదాలు.

హజ్రత్ ఇబ్నే ఉమర్ రజి ఇలా తెలిపారు: నా తండ్రి హజ్రత్ ఉమర్ రజి ఇస్లాంను స్వీకరించిన తరువాత ఖురైష్‌లలో అందరి కంటే ఎక్కువ త్వరగా ఎవరు ఈ వార్తను వ్యాపింపజేస్తారు అని ప్రజలను అడిగి తెలుసుకోగా, ప్రజలు జమీల్ బిన్ ముఅమ్మర్ జుమిఇ అని తెలిపారు. హజ్రత్ ఇబ్నే ఉమర్ రజి మరల ఇలా తెలిపారు: వారు రజి ఉదయం వేళ అతని వద్దకు చేరుకున్నారు. నేను కూడ వారిని అనుసరిస్తూ వెళ్ళాను. వారు ఏమి చేస్తారో అని నేను దూరం నుండి చూస్తున్నాను. నేను చిన్నవయస్సులో ఉన్నాకూడ అక్కడ జరుగే విషయాలను అర్థం చేసుకోగల తెలివి తేటలు నాకు ఉన్నాయి. ఇబ్నే ఉమర్ రజి మరల ఇలా తెలిపారు. ఉమర్ రజి అతని వద్దకు చేరుకొని ఓ జమీల్! నేను ఇస్లాంను స్వీకరించిన విషయం, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మమును అనుసరిస్తున్నాను అనే విషయం నీకు తెలుసా? అని అడిగారు. హజ్రత్ ఇబ్నే ఉమర్ రజి ఇలా అన్నారు. దేవుని ప్రమాణం ! ఆ విషయాన్ని మరల తెలియపర్చవలసిన అవసరమే రాలేదు. అనగా మరల రెండవ సారి చెప్పవలసిన అవసరం రాలేదు. అతడు వెంటనే తన దుప్పటిని సర్దుకుంటూ నడుస్తూ వెళ్ళుచున్నాడు. హజ్రత్ ఉమర్ రజి కూడ అతని వెనకాలే నడుచుకూంటూ వెళ్ళుచున్నారు. హజ్రత్ ఇబ్నే ఉమర్ రజి ఇలా అన్నారు: నేను కూడ నా తండ్రి వెనకాలే నడుచుకుంటూ వెళ్ళుచున్నాను. అలా ఆ వ్యక్తి అనగా జమీల్ ఖానా కాబా గుమ్మం ముందు నిలబడి గట్టిగా ఈ విధముగా చాటింపు వేశాడు. ఓ ఖురైష్ వర్గీయులారా! జమీల్ ఖానాకాబా గుమ్మం ముందు నిలబడి ఈ విధముగా చాటింపు వేశాడు. ఓ ఖురైష్ వర్గీయులారా! అప్పటికి వారు ఖానా కాబా చుట్టూ బృందాలుగా కూర్చొని ఉన్నారు. వారందరు అతని పిలుపును విని అతని వైపు చూడసాగారు. అప్పుడు అతడు వారితో ఇలా అన్నాడు. వినండి! ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి సాబి అయినాడు. మరల కథకుడు ఇలా తెలిపారు. హజ్రత్ ఉమర్ రజి అతని వెనకాల నుండి "ఇతడు అబద్ధమాడుచున్నాడు. నేను కేవలం ఇస్లాంను స్వీకరించాను, సాబీని కాలేదు. నేను కేవలం ఇస్లాంను మాత్రమే స్వీకరించాను. పైగా అల్లాహ్ తప్ప మరే ఆరాధ్య దైవం లేదని, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని దాసుడు, మరియు సందేశహరుడని సాక్ష్యమిచ్చాను" అని ప్రకటించారు. అది వినగానే ఖురైష్‌లు వారిపై దాడికి దిగారు. హజ్రత్ ఉమర్ రజి వారితో పోరాడుతూనే ఉన్నాడు. అనగా వారు పోరాడుకున్నారు. అలా వారి పోరాటం సూర్యుడు వారి తలలపై నుండి ప్రక్కకు వాలునంత వరకు కొనసాగింది. మరల కథకుడు ఇలా తెలిపారు: అప్పటికే వారు అలసిపోయారు. అనగా హజ్రత్ ఉమర్ రజి అలసిపోయి ప్రక్కకు కూర్చున్నారు. ఖురైష్‌లు మాత్రం వారి ప్రక్కనే నిలబడి ఉన్నారు. ఆ సమయంలో హజ్రత్ ఉమర్ రజి వారితో ఇలా అన్నారు. మీకు ఇష్టం వచ్చినట్లు చేసుకోండి, నేను దేవుని ప్రమాణ పూర్తిగా తెల్పుచున్నాను. ఒకవేళ మేము 300ల మంది ముసల్మానులమైనచో మేము దీనిని అనగా మక్కా నగరాన్ని వదిలి వేస్తాము లేదా మీరైనా మక్కా నగరాన్ని వదిలి వేస్తారు. అనగా మేము స్వతంత్రముగా అన్ని పనులు చేసుకోగల్గుతాము అని అర్థం. కథకుడు మరల ఇలా తెలిపారు: ఖురైష్‌లు అక్కడే ఉండగా అక్కడికి వారి వర్గానికి చెందిన ఒక వృద్ధుడు వచ్చాడు. అతడు యమన్ దేశపు నూతన వస్త్రములను అల్లికలు ఉన్నటు వంటి చొక్కాను ధరించాడు. మొత్తానికి అతడు వారి వద్దకు వచ్చి నిలబడ్డాడు. అపై మీ వ్యవహారం ఏమిటి? అని వారిని ప్రశ్నించాడు. అందుకు ఖురైష్‌లు ఉమర్ రజి సాబి అయినాడని తెలిపారు. అందుకు అతడు అయితే ఏమైంది? అని అడిగాడు. ఒక వ్యక్తి తన కొరకు ఒక విషయాన్ని ఎంచుకున్నప్పుడు అతని విషయంలో మీరెందుకు జోక్యం చేసుకుంటున్నారు? అని ప్రశ్నించాడు. బనూ అద్ది బిన్ కాఅబ్ వారు తమ

ఒక వ్యక్తిని ఇలా మీకు అప్పగిస్తారని మీరు భావిస్తున్నారా?. అతనిని విడిచి పెట్టండి అని అన్నాడు. మరల కథకుడు ఇలా తెలిపారు: దేవుని ప్రమాణం! అక్కడ ఉన్నటు వంటి ప్రజలందరు ఒక్కసారిగా వారి నుండి దూరం వెళ్ళిపోయారు. హ్రజత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. నేను నా తండ్రిని ఇబ్నే ఉమర్ హ్రజత్ ఉమర్ రజి కుమారుడు ఇలా తెలిపారు. నేను నా తండ్రితో అనగా హ్రజత్ ఉమర్ రజిను వారు మదీనాకు ప్రస్థానం చేసిన తరువాత ఈ విధముగా అడిగాను. ఈ ఘటన జరిగిన చాలా సంవత్సరాల తరువాత హ్రజత్ ఉమర్ రజి మదీనాకు ప్రస్థానం చేసిన తరువాత ఈ విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఓ నా తండ్రి! మక్కా లో మీరు ఇస్లాం స్వీకరించారని ప్రకటించిన తరువాత మీతో పోరాడుచున్న వారిని మీ నుండి దూరం చేసిన ఆ వ్యక్తి ఎవరు? అని అడుగగా, వారు రజి ఓ నా కుమారుడా! వారు ఆస్ బిన్ వాయిల్ సహ్మి అని సమాధానం ఇచ్చారు. (సీరత్ ఇబ్నే హష్షామ్, పుట 161-162, జికర్ ఇస్లాం ఉమర్ బిన్ ఖత్తాబ్, దార్ ఇబ్నే హజమ్ బెహ్రూత్ 2009)

బుఖారిలో కూడ ఈ కథనము ఈ విధముగా గలదు: హ్రజత్ ఇబ్నే ఉమర్ ఇలా తెలిపారు: ఒకసారి హ్రజత్ ఉమర్ రజి తమ ఇంట్లో భయంతో కూర్చున్నారు. అంతలోనే అబూ అమర్ ఆస్ బిన్ వాయిల్ సహ్మి వచ్చారు. ఆ సమయంలో వారు అల్లికలు ఉన్నటు వంటి ఒక దుప్పటితో పాటు పట్టు అంచు ఉన్నటు వంటి ఒక చొక్కాను ధరించి ఉన్నారు. పైగా వారు బనూ సహ్మి వర్గానికి చెందినవారు. మూర్ఖత్వపు కాలంలో వారు మా తెగవారికి మిత్ర పక్షకులు. ఆస్ హ్రజత్ ఉమర్ రజిను నీ పరిస్థితి ఎలా ఉన్నది? అని అడిగాడు. అందుకు హ్రజత్ ఉమర్ రజి నేను ముసల్మానుడినైనందున మీ తెగవారు నన్ను హతమార్చాలని చూస్తున్నారు అని సమాధానం ఇచ్చారు. అందుకు అతడు నీ వరకు ఎవరు చేరుకోలేరు అని ధైర్యాన్నిచ్చాడు. నేను సంతృప్తి చెందాను. ఆస్ ఈ మాట చెప్పి వెళ్ళిపోయాడు. ఆపై ప్రజలను కలిసాడు. మక్కా ప్రక్కన ఉన్నటు వంటి లోయ మొత్తం ప్రజలతో నిండియున్నది. ఆస్ వారిని ఎక్కడి వెళ్ళుచున్నారు? అని అడుగగా, వారు మా ధర్మాన్ని త్యజించిన ఖత్తాబ్ కుమారుడి వద్దకు మేము వెళ్ళుచున్నాము అని సమాధానం ఇచ్చారు. అందుకు అతడు వారితో మీరు అతని వద్దకు వెళ్ళకండి అని వారించగా వారు అక్కడి నుండే తిరిగి వెళ్ళిపోయారు. (సహి బుఖారి కితాబుల్ మనాకిబుల్ అన్సార్, బాబ్ ఇస్లాం ఉమర్ బిన్ ఖత్తాబ్ హదీస్ 3864).

హ్రజత్ ఉమర్ రజి భయపడిన విషయాన్ని తెల్పునట్టి ఈ కథనము సరైనది కాదనిపిస్తుంది. ఇది హ్రజత్ ఉమర్ రజి స్వభావానికి భిన్నమైన విషయం. బహుశా హ్రజత్ ఉమర్ రజి చింతనలో ఉండవచ్చును, దానినే కథకుడు భయంగా పేర్కొన వచ్చును. ఇంతకు ముందు తెల్పినట్లుగా ఒక కథనములో కొన్ని రోజుల తరువాత హ్రజత్ ఉమర్ రజి వారి అభయం నుండి బయటికి వచ్చినట్లు కూడ గలదు. ఈ విషయం ముందు కూడ మనకు లభిస్తుంది. హ్రజత్ ఉమర్ రజి ఇస్లాంను స్వీకరించిన విషయాన్ని మరియు ఆస్ బిన్ వాయిల్ సహ్మిని గూర్చి తెల్పుచూ హ్రజత్ జైనులాబిద్దీన్ వలి ఉల్లాహ్ షా గారు ఈ విధముగా వ్రాసారు:

హ్రజత్ ఉమర్రజి ఇస్లాం స్వీకరించుటకు ముందు విశ్వసించిన కొద్ది మంది పట్ల కఠినముగా వ్యవహరించినట్లు ఆధారాలు లభిస్తాయి. అదే విధముగా ఆస్ బిన్ వాయిల్ సహ్మి హ్రజత్ ఉమర్ రజికు అభయం ఇస్తున్నట్లు ప్రకటించకుండ ఉన్నచో హ్రజత్ ఉమర్ రజిపట్ల కూడ ఖురైష్లు కఠినముగానే వ్యవహరించేవారు. ఆస్ బిన్ వాయిల్ సహ్మి ఖురైష్ నాయకులలో ఒక గొప్ప ప్రాముఖ్యత కల్గినటు వంటి నాయకులు. వీరు బనూ సహ్మి తెగకు చెందినవారు. వారి వంశ వృక్షమే మనగా, ఆస్ బిన్ వాయిల్ బిన్ హాషిమ్ బిన్ సయీద్ బిన్ సహ్మి. ఆస్ హ్రజత్ ఉమర్ రజి ప్రస్థానం చేయడానికి ముందే అవిశ్వాస స్థితిలోనే మృతి చెందాడు. హ్రజత్ ఉమర్ రజి బనూ అద్ది వంశానికి చెందినవారు. బనూ అద్ది మరియు బనూ సహ్మ్ తెగల వారు ఇరువురు పరస్పరం మిత్ర పక్షాల వారు. ఆయా తెగల మధ్య ఉన్నటు వంటి ఒప్పందం మరియు స్నేహం, సహాయ సహకారాల వలన ఆస్ బిన్ వాయిల్ హ్రజత్ ఉమర్ రజికు సహాయం అందించడం తన ఉన్నత లక్షణ బాధ్యతగా భావించాడు. (సహి బుఖారి, (అనువాదం) కితాబుల్ మనాకిబుల్ అన్సార్, బాబ్ ఇస్లాం ఉమర్ బిన్ ఖత్తాబ్, సంపుటి 7, పుట 346-347).

నేను ముందుగా తెల్పినట్లుగా హ్రజత్ ఉమర్ రజి ఆస్ బిన్ వాయిల్ సహ్మి ఇచ్చిన అభయాన్ని ఒక సమయంలో తిరస్కరించారు. కావున ఈ విషయంను గూర్చి హ్రజత్ ఉమర్ రజి స్వయముగా ఈ విషయాన్ని ఈ విధముగా తెలిపారు: ఒక ముస్లిం వ్యక్తిని కొట్టుచుండగా చూస్తూ, నేను మాత్రం సుఖముగా ఉండడాన్ని నా వ్యక్తిత్వం భరించలేదు. మరల వారు ఇలా తెలిపారు. ఇది అంత పెద్ద విషయమేమి కాదు. కావున ఇతర ముసల్మానులను గురి చేస్తున్నటు వంటి ఇబ్బందులకు కూడ నేను గురి చేయబడాలి. మరల వారు ఇలా తెలిపారు. కాబాలో ప్రజలు ఏకమయ్యేంత వరకు నేను సహనం వహించాను. ఆ తరువాత నేను మా మామగారైన ఆస్ బిన్ వాయిల్ వద్దకు వెళ్ళి మీరు నా మాట వినండి అని విన్నవించుకోగా, వారు ఏ మాట వినాలి? అని ప్రశ్నించారు. మరల వారు ఇలా తెలిపారు: నేను వారితో మీ అభయాన్ని మీకు తిరిగి ఇచ్చివేస్తున్నాను అని అన్నాను. హ్రజత్ ఉమర్ రజి మరల ఇలా తెలిపారు. అందుకు ఆస్ ఓ నా సోదరి కుమారుడా! నీవు అలా చేయకుము అని నచ్చజెప్పాడు. కాని నేను మాత్రం అలాగే చేస్తాను అని సమాధానం ఇచ్చాను. అందుకు అతడు ఇక నీ ఇష్టం అని అన్నాడు. హ్రజత్ ఉమర్ రజి మరల ఇలా తెలిపారు. నేను అభయాన్ని తిరిగి ఇచ్చివేసిన తరువాత ఖురైష్లు నన్ను కొట్టేవారు, నేను కూడ వారిని కొట్టేవాడిని. చివరికి అల్లాహ్ తాలా ఇస్లాంకు వైభవాన్ని చేకూర్చినాడు. (ఉసదుల్ ఘాబా సంపుటి 4, పుట 141, ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003).

ముహమ్మద్ బిన్ ఉబైద్ ఇట్లు ఉల్లేఖించారు. నాకు ఇప్పటికి గుర్తున్నది. మేము దైవ గృహము (ఖానా కాబా)లో హ్రజత్ ఉమర్ రజి ఇస్లాం స్వీకరించనంత వరకు నమాజ్ చదవలేక పోయేవారము. హ్రజత్ ఉమర్ రజి ఇస్లాం స్వీకరించిన తర్వాత వారు అవిశ్వాసులతో జగడమాడారు. కావున చివరికి వారు మమ్ములను వదిలిపెట్టినారు. అనంతరం మేము నమాజ్ చదవడం మొదలు పెట్టితిమి.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 143, ఇస్లాం ఉమర్ రజి ప్రచురణ దారుల్ అహయా అత్తారాసుల్ అరబి, బెహ్రూత్ 1996)

హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ మస్వూద్ రజి ఇట్లనిరి. హ్రజత్ ఉమర్ రజి ఇస్లాం స్వీకరించిన తర్వాత మేము గౌరవముతో వుండసాగితిమి. తర్వాత కఠినములు కూడ తీవ్రంగా వుండెను. కాని గత కఠినముల కంటే వీరు వీటిని కఠినములుగా భావించేవారు కాదు. వాస్తవానికి హ్రజత్ ఉమర్ రజి కూడా ఇబ్బందులను ఎదుర్కొన్నారని చరిత్ర ద్వారా తెలుస్తుంది.

హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ హష్షామ్రజి ఇట్లు ఉల్లేఖించారు. మేము మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ఉన్నాము, ఆ సమయంలో హుజూర్ (స) హ్రజత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి హస్తము పట్టుకున్నారు. అప్పుడు హ్రజత్ ఉమర్ రజి వారితో ఇట్లు వేడుకున్నారు. ఓ దైవ ప్రవక్త! మీరు నాకు నా ప్రాణము తప్ప ప్రతి వస్తువుకంటే ఎక్కువగా ఇష్టమున్నారు. బదులుగా దైవ ప్రవక్త ఇట్లనిరి. ఎవరి అధీనములో నా ప్రాణమున్నదో అతని ప్రమాణముగా నీ ప్రాణము కంటే ఎక్కువ నేను ప్రియుడ్ని కానంత వరకు నీ విశ్వాసము పూర్తిగావించదు. ఇది చాలా ముఖ్యమైన విషయము. హ్రజత్ ఉమర్ వారితో ఇట్లు వేడుకొనిరి. అల్లాహ్ ప్రమాణముగా! మీరు నాకు నా ప్రాణము కంటే ఎక్కువ ప్రియులుగా వున్నారు. అప్పుడు బదులుగా దైవ ప్రవక్త ఇట్లనిరి. అవును. ఉమర్! ఇప్పుడు సరిపోయింది.

(సహజ బుఖారి కితాబుల్ ఈమాన్ వన్నుజర్ బాబ్ కైఫ కానత్ యమీను అన్నబియ్యు సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్ 6632)

విశ్వాస స్థాయి ఇలా వుండవలెను.

హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజి ఇట్లనిరి. హ్రజత్ ఉమర్ రజిమదీనాకు ప్రస్థానం చేసిన విషయమును తెలుపుతు అబూతాలిబ్ కుమారుడు అలీ రజి నాతో ఇట్లు చెప్పిరి. హ్రజత్ ఉమర్ రజి తప్ప మిగతా వారందరు రహస్యముగానే మదీనాకు వలస పోయిరి. వలసకు వారు సంకల్పించినప్పుడు ఖడ్గము వేలాడదీసుకొని, విల్లు భుజాన వేసుకొని బాణము చేతపట్టుకొని, బర్ఛీ పట్టుకొని కాబా వైపు వెళ్లిరి. ఖురైష్ నాయకులు దాని ఆవరణలో వుండిరి. వారు సగౌరవముగా ఏడు సార్లు ప్రదక్షణలు చేసిరి. అనంతరం వారు ఇబ్రాహీమ్ స్థలము వద్దకు వచ్చి, ప్రశాంతంగా నమాజ్ చదువుకొనిరి. తర్వాత ప్రతి ఒక్క బృందము వద్ద వంతులవారీగా నిలబడి వారితో ఇట్లనిరి. ముఖములు మాడిపోవును గాక! ముక్కు మట్టిలో కలిసిపోవుగాక! తల్లి తన బిడ్డను కోల్పోవాలని, అతని సంతానము అనాథగా మారాలని, అతని భార్య వితంతువు కావాలని భావించిన వారు ఈ లోయను దాటి నాతో పోటిపడవచ్చును. హ్రజత్ అలీ రజి ఇట్లు తెలిపిరి. కాని ఎవరు పోటి పడలేదు. కొందరు పేద ముస్లిములు మాత్రం హ్రజత్ ఉమర్ రజిను అనుసరిస్తూ ప్రస్థానం చేశారు. వారు రజి వారికి తగిన సూచనలు అందించి, వారికి మార్గదర్శనము చేస్తూ తమ దారిలో తాము వెళ్ళారు. (ఉసదుల్ ఘాబా ఫి మాఅరుఫతుస్సహాబ, సంపుటి 3, పుట 648-649, ఉమర్ బిన్ ఖత్తాబ్, హ్రజిత్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003).

హ్రజత్ ఉమర్ రజి ఇలా బహిరంగముగా వలస వెళ్ళుటను గురించి ఒక్క

హజ్రత్ అలీ రజి కథనము మాత్రమే ప్రస్తావించబడుతుంది. కాని అధిక చరిత్ర కారులు ఇందుకు భిన్నంగా అభిప్రాయము కలిగి వున్నారు. హజ్రత్ ఉమర్ రజి జీవిత చరిత్ర గురించి ముహమ్మద్ హుసేన్ హైకల్ అను ఒకరు ఒక పుస్తకము రచించారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం రహస్యముగా, గుప్తముగా మక్కా నుండి బయలుదేరాలని, అలా కాకుండా వ్యతిరేకులకు తెలిసినచో వారు ఏదేని ఆటంకము కలిగింతురు లేక మరింత ఇబ్బందికి గురి చేస్తారని ఆదేశించిరి. ఇంతటి స్పష్టమైన ఆదేశముండగా హజ్రత్ ఉమర్ రజి ఎలా అవిధేయతకు పాల్పడగలరని అతడు తన పుస్తకములో చర్చించాడు. దీనికి తోడు తబ్ఖాత్ ఇబ్నె సాద్, ఇబ్నె హిష్షామ్‌లో కూడ ఇతరుల వలె హజ్రత్ ఉమర్ రజిసైతం రహస్యముగా వలస పోయారని వ్రాసి వుంది. ఏది ఏమైనప్పటికి హజ్రత్ అలీ రజి కథనము సరైనదని భావించినచో ఏదో ఒక సందర్భమున అలా ప్రకటించి ఉండవచ్చును. అప్పుడు వారు ప్రస్థానము చేయలేదు కావచ్చును. నేను వెళ్తున్నాను, నన్ను ఆపుకోండి చూస్తా అని కాబాలో నిలబడి నాయకుల సమక్షమున ప్రకటించి వుండవచ్చును కాని అప్పుడు వలస పోలేదు కాబోలు. వలసకు పూర్తిగా సన్నద్ధమైనప్పుడు రహస్యముగా వలస వెళ్లిరి. సారాంశమేమనగా హైకల్ ఈ వాదన సరైనదని తెలుస్తుంది. నేను చెప్పినట్లు తబ్ఖాత్ ఇబ్నె సాద్, ఇబ్నె హిష్షామ్ కూడ ఇలాగే వ్రాశారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము మేరకు హజ్రత్ ఉమర్ రజి కూడ ఇతర ముస్లిముల వలె రహస్యముగానే వలస వెళ్లారని అనిపిస్తుంది. మక్కాలో వున్నటువంటి పరిస్థితుల రీత్యా బహిరంగంగా ఇలా చేయుట అసాధ్యమే. మక్కా విజయము వరకు వలస వెళ్లిన ప్రతి ఒక్కరు మౌనముగా వలస వెళ్లుటయే శ్రేయస్కరమని భావించినట్లు మనము చూస్తున్నాము. హజ్రత్ అలీ రజి కథనము సరైనదని భావించినను ఇదొక వ్యక్తిగత విషయము కావచ్చును. కాని బాహ్య సాక్ష్యముల ప్రకారము ఇది సరైనట్లు కాదని అనిపిస్తుంది.

(అల్‌ఫారూఖ్ ఉమర్ రచయిత ముహమ్మద్ హుస్సేన్ హైకల్, భాగం 1, పుట 53-54, బాబ్ ఫి సుహబ్బతున్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2007).

హజ్రత్ బరా బిన్ ఆజిబ్ రజి ఇట్లు తెలిపారు. వలసదారులలో అందరికంటే మొట్ట మొదట మా వద్దకు వచ్చినవారు హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి. వారు బనూ అబ్దుద్దార్ వర్గీయులు. అనంతరం అంధులైన హజ్రత్ ఇబ్నె ఉమ్మె మక్తూమ్ రజి వచ్చిరి. వారు బనూ ఫహర్ వర్గీయులు. తర్వాత ఇరవై మందితో కలిసి హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి వచ్చిరి. మేము దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గురించి ప్రశ్నించగా వారు మా వెనకాలే వున్నారు అనగా కొంత కాలము తర్వాత వస్తారని వారు సమాధానమిచ్చారు. అనంతరం కొంత కాలము తర్వాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విచ్చేసారు. వారికి తోడుగా అబూబకర్ రజి ఉన్నారు. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ, సంపుటి 4, పుట 145, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ లిబ్నాన్ 2003).

ఈ కథనము సరైనచో ఎక్కువ నమ్మశక్యమైన విషయమేమనగా హజ్రత్ ఉమర్ రజి ఏదో ఒక సందర్భమున వలస గురించి ప్రస్తావించి వుండవచ్చును. నన్ను నిలువరించి చూడమని ఉద్రేకములో చెప్పి వుండవచ్చును. కాని తర్వాత రహస్యముగానే వలస వెళ్లిరి. ఎందుకనగా వారికి తోడుగా ఇరవై మంది వున్నారని ప్రస్తావన గలదు. వాస్తవము అల్లాహ్‌కే తెలుసు. హజ్రత్ ఉమర్ రజి మదీనా చేరుకొని ఖుబాలో రఫా బిన్ అబ్దుల్ ముంజిర్ వద్ద అతిథిగా వుండిరి. (సీరుస్సహాబ, సంపుటి 1, పుట 93, మక్తబ దారుల్ ఇషాఅత్ ఉర్దూ బాజార్, కరాచి, 2004)

మదీనా నుండి మూడు మైళ్ల దూరాన ఖుబాలో ఎత్తైన ప్రాంతములో ప్రజలు నివాసముంటున్న విషయము మనకు తెలుసు. ఇక్కడ కొన్ని అన్సార్ కుటుంబములు నివాసముంటుండెను. వీరందరిలో అమర్ బిన్ ఔఫ్ వంశము అధిక ప్రఖ్యాతి చెంది వుండెను. ఈ వంశ నాయకుడు కుల్సూమ్ బిన్ హదమ్ వుండిరి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖుబా చేరుకున్న తర్వాత వీరి ఇంట్లోనే నివాసముండిరి. (ఫర్‌హంగ్ సీరత్ పుట 230)

హజ్రత్ ఉమర్ రజి సోదరత్వము గురించి వివిధ కథనములు లభిస్తాయి. ఒక కథనము ప్రకారము హజ్రత్ ఉమర్ రజి-హజ్రత్ అబూబకర్ రజి మధ్య సోదరత్వమును దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఏర్పాటు చేసిరి. ఈ సోదరత్వము కూడ రెండు సార్లు కుదుర్చబడెను. ఒక సారి మక్కాలో రెండవ సారి ప్రస్థానము తర్వాత మదీనాలో. మక్కాలో సోదరత్వము ఏర్పాటు చేసినప్పుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తనతో హజ్రత్ అలీ రజిని పెట్టుకొనిరి. హజ్రత్ ఉమర్ రజి-హజ్రత్ అబూబకర్ రజిమధ్య సోదరత్వమును ఏర్పాటు చేసిరి. మరో కథనము ప్రకారము ప్రస్థానము తర్వాత హజ్రత్ ఉమర్ రజిను హజ్రత్ ఉవైమ్ బిన్ సాయిదహ్ రజికు సోదరునిగా నియమించిరి. మరో కథనము మేరకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమర్ రజిను హజ్రత్ అత్బాన్ బిన్ మాలిక్ రజికు సోదరునిగా నియమించిరి. మరో కథనము ప్రకారము హజ్రత్ ఉమర్ రజిను హజ్రత్ మఆజ్ బిన్ అఫ్రా రజికు సోదరునిగా నియమించిరి.

(సబీలుల్ హుదా వ రిషాద్ ఫి సీరతు ఖైరుల్ ఇబాద్ సంపుటి 3, పుట 363, ఫి మవాఖాతు సల్లల్లాహు అలైహి వసల్లం బైనల్ అస్‌హాబ్ రజియల్లాహు అన్‌హుం ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 1993) (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 206, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2012).

హజ్రత్ ఉమర్ రజిను హజ్రత్ అత్బాన్ బిన్ మాలిక్ రజికు సోదరునిగా నియమించబడెనని హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు వ్రాశారు. (సీరత్ ఖాతమున్నబియ్యీన్ పుట 277).

అజాన్ ఆరంభము గురించి ఒక కథనము ఇట్లు లభిస్తుంది. ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ తన తండ్రి ఆధారముగా ఇట్లు ఉల్లేఖించారు. మేము ఉదయం పూట దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకున్నాము. నేను వారికి స్వప్నము వినిపించాను. ఇది హజ్రత్ అబ్దుల్లాహ్ రజి విషయములో ప్రస్తావించబడెను. కాని ఈ కథనములో కొంత భాగం హజ్రత్ ఉమర్ రజి ప్రస్తావన వున్నందున దానిని ఇక్కడ కూడ ప్రస్తావించెదను. లేదా ఇతర కథనములను ప్రస్తావించెదను. దానిని విని ఇది నిజమైన స్వప్నమని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బదులిచ్చి, ఇట్లనిరి. నువ్వు బిలాల్‌తో కలిసి వెళ్లు. ఎందుకనగా నీకంటే అతని గొంతు పెద్దది అతడు గట్టిగా అజాన్ ఇవ్వగలడు. నీకు చెప్పబడిన వాటిని అతనికి చెప్పుకుంటూ వెళ్లు. తద్వారా అతడు గట్టిగా అజాన్ ఇచ్చును. వారు అనగా హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ రజి ఇట్లు తెలిపిరి. నమాజ్ కొరకుహజ్రత్ బిలాల్ రజి అజాన్ ఇవ్వగానే హజ్రత్ ఉమర్ రజి ఆ అజాన్‌ను విని తన చద్దరును లాగుతు అనగా త్వరగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చిరి. మిమ్ములను సత్యముతో పంపిన అల్లాహ్ ప్రమాణముగా నిశ్చయముగా ఇతడు అజాన్‌లో పలికిన పదాలనే నేను కూడ స్వప్నంలో చూశాను. కథకుడిట్లు తెలిపెను. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. సకల సంకీర్తనములు అల్లాహ్‌కే చెందును. ఇది అధిక నమ్మశక్యమైనది.(సునన్ తిర్మిజి, కితాబు స్వలాత్, బాబ్ మా జాఅ ఫి బదల్ అజాన్ హదీస్ 189).

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఈ విషయమును తెలుపుతు ఇట్లనిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హయాంలో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ రజి అను ఒక అనుచరులుండిరి. దివ్య స్వప్నము ద్వారా అల్లాహ్ తఆలా వారికి అజాన్ నేర్పించెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి స్వప్నమును ఆధారంగా చేసుకొని ముస్లిములలో అజాన్‌ను జారీ చేసిరి. అనంతరం పవిత్ర ఖుర్ఆన్ దైవవాణి సైతం దానిని ధృవీకరించెను. హజ్రత్ ఉమర్ రజియల్లాహు తఆలా అన్‌హు ఇట్లనిరి. అల్లాహ్ తఆలా నాకు కూడ ఇదే అజాన్ నేర్పించెను. కాని నేను 20 రోజుల వరకు మౌనము పాటించితిని. మరొక వ్యక్తి ఇదే విషయమును మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలిపినాడనే ఆలోచనతో చెప్పవలసిన అవసరం లేదని నేను మౌనము పాటించితిని. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక హదీసు **అల్‌ము మిను యరా అవ్ యురా లహు** కూడ ఇదే విషయమును సూచిస్తుంది. అనగా విశ్వాసికి ఒకసారి నేరుగా సమాచారము అందించబడును లేదా మరొక్క సారి అతనికి ఇతరుల ద్వారా సమాచారము అందించబడును.

(తఫ్సీరే కబీర్ సంపుటి 7, పుట 624-625)

మిగతా విషయములు తర్వాత ప్రస్తావించెదను. ఇన్‌షాఅల్లాహ్.

ఇప్పుడు నేను సక్షిప్తంగా కొన్ని విషయములు చెప్పదలచితిని. నేడు రమజాన్ చివరి జుమా. దీనిని రమజాన్ చివరి జుమాగా మాత్రమే భావించకండి. ఈ జుమా మన కొరకు భవిష్యత్తులో నూతన మార్గదర్శకాలకు నాంది కావలెను. రమజాన్‌లో మనకు ఏ విషయముల వైపు శ్రద్ధ కలిగినదో, ఏ సత్కార్యములు చేయుటకు అనుగ్రహము లభించినదో వాటిని రమజాన్ తర్వాత కొనసాగించుటకు మనము ప్రయత్నించవలెను. అంతేకాక వాటిలో అభివృద్ధి చెందవలెను. మనము ఈ పుణ్యములు, పవిత్ర మార్పులను కొనసాగించనిచో, ఇందులో ప్రగతి సాధించనిచో రమజాన్‌ను గడుపుట మనకు లాభము కలిగించదు. గత జుమాలో నేను దురూద్, ఇస్తిగ్ఫార్ గురించి సూచించితిని. అవి రమజాన్ వరకు మాత్రమే పరిమితం కాకూడదు. రమజాన్ ముగిసిన తర్వాత మనము ప్రాపంచిక పనులలో నిమగ్నమై

దుఆలు, ఇస్తిఘ్ఫార్‌ను మరచిపోకూడదు. ఇంకా నేను ప్రత్యేకంగా సూచించిన విషయమును ఎల్లప్పుడు గుర్తుంచుకోవలెను. నేడు దజ్జాలీ శక్తులు క్రొత్త క్రొత్త దాడులకు పాల్పడుతుంది. ప్రాపంచిక తళుకు బెళుకు అధికులను తన వశం చేసుకున్నది. మన నవయువకులు కూడ కొన్ని సార్లు వీటికి ప్రభావితులైతారు. ఇటువంటి పరిస్థితిలో ఈ షైతానీ దాడుల నుండి, దజ్జాలీ దాడుల నుండి అల్లాహ్ తఆలా మనందరిని రక్షించాలని మనము చాలా దుఆలు చేయవలసిన అవసర మున్నది.

తమ పిల్లలను తమతో వుంచుకొంటూ, తమతో ప్రత్యేక ఆప్యాయతను ఏర్పరచుకొని దైవ ఉనికి, ఇస్లాం అందమైన బోధన గురించి వారికి చెప్పవలసిన అవసర మున్నది. సంపూర్ణ నమ్మకము కలిగించి, పిల్లల హృదయములలో పరిపూర్ణ నమ్మకము కలిగించి వారి ఏ పని, ఏ ఆలోచన అల్లాహ్ తఆలా ప్రీతికి విరుద్ధంగా వుండకుండా వారిని అల్లాహ్ తఆలాతో కలుపవలెను. ప్రతి ప్రాపంచిక ఆలోచన, కుట్రకు వారి వద్ద సమాధానముండవలెను. కొన్నింటికి సమాధానాలు తెలియక ఇతరుల పట్ల ప్రభావితులు కాకూడదు. ఈ సమాధానాల వలన వారు అన్ని రకాల మోసాల నుండి రక్షించుకొందురు గాక! ఇదే మన భావితరాల జీవితములను చక్కదిద్దును, వారి మనుగడకు ఆధారమగును. తమ పిల్లలను అన్ని రకాల మోసముల నుండి రక్షించుటకు ఇదే సరైన మార్గము. మనము కూడ విశ్వాసము, ఒక విశ్వాసి విశిష్టత కావలసిన నమ్మకములో గొప్ప స్థాయి ప్రమాణాలను అందుకోనంత వరకు ఇది సాధ్యము కాదు. మనకు అల్లాహ్ తఆలాతో పటిష్ట సంబంధమున్నప్పుడు, మన నమాజులు, మన ప్రార్థనలు ఉన్నత శిఖరానికి చేరినప్పుడు, మనము హజ్రత్ మసీహ్ మవూద్ అలైహిస్సలాం బైఅత్ చేశామని మనము మన బాధ్యతలను అర్థము చేసుకున్నప్పుడు మాత్రమే ఇది సాధ్యమగును. మన విశ్వాసులను పటిష్టపరుస్తు తమ కర్మలను ఎల్లప్పుడు గమనిస్తూ తమ పిల్లలను రక్షించుకొను బాధ్యత మనపై మోపబడెను. ఇది చాలా పెద్ద బాధ్యత. అశ్లీలత, వృథా పనులు ఇప్పుడున్నంతగా బహుశ గతములో ఎన్నడు లేకుండెను. ప్రతి ఇంట్లో టి.వి.ద్వారా, ఇంటర్నెట్ ద్వారా ఇది చేరినది. గతములో బయటికి వెళ్ళినప్పుడే ప్రమాదముండేది. ఇప్పుడు ఇంట్లోనే ప్రమాదమున్నది. పిల్లలు రహస్యముగా కూర్చొని చూస్తుంటారు. ఏమి చూస్తున్నారో తెలియనే తెలియదు. కావున చాలా జాగురూకత అవసరమున్నది.

సత్యవంతుల లేదా ఆరంభ అహ్మదీయుల లేదా తాము స్వయంగా బైఅత్ చేసి చేరిన లేదా ఈ కాలపు ఇమామ్‌ను విశ్వసించిన వారి పిల్లలు సైతం తమ విశ్వాసములను రక్షించుకొనుటకు అన్ని రకాల త్యాగములు చేశారు, చేస్తున్నారు మనము కూడ ప్రాపంచికముపై ధార్మికతకు ప్రాధాన్యతనిస్తు తమ స్థితులను గమనిస్తు తమను తాము రక్షించుకున్నప్పుడే తమ సంతానమును రక్షించుకోగలమని గుర్తుంచు కోవలెను. ఎటువంటి వంశమైనా లేదా మంచి పుణ్యవంతుల సంతానమును సైతం ఆ వంశము లేదా మంచితనము అల్లాహ్ తఆలా తప్పక వారిని కరుణించునని లేదా వారితో రాజీపడునని ఆధారము కాజాలదు. అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు ప్రతి ఒక్కరి స్వీయ కర్మలు చాలా అవసరం. మన కర్మలే మనందరిని రక్షించును. ఒకరి బంధుత్వము లేదా వంశము ఎవరిని రక్షించదు. కనుక అనుక్షణం దుఆ చేస్తుండవలెను, తమ ధార్మిక లోపాలను గమనిస్తుండవలెను. ధర్మ ప్రగతి కొరకు చాలా దుఆలు చేయవలెను.

స్వయంగా అహ్మదీయులైన వారు కూడ దీని ప్రకారము తమ ఆలోచనలు, తమ కర్మలను మార్చుకోవలెను. అప్పుడే మనకు మనుగడ సాధ్యమగును, మన సంతానమునకు జీవిత ఆధారము లభించును. రమజాన్‌లోని మిగిలిన ఈ రోజులలో అల్లాహ్ తఆలా మనతో పాటు మన సంతాన ధర్మమును సురక్షితంగా వుంచాలని, మనకు ఆధ్యాత్మిక ప్రగతి లభించుటకు చాలా దుఆలు చేయండి. రమజాన్ తర్వాత కూడ మన ప్రార్థనల ప్రమాణములు ఉన్నత స్థాయికి చేరవలెను. అల్లాహ్ తఆలాతో మనకు గట్టి సంబంధము ఏర్పడవలెను. దజ్జాల్ పన్నాగాలకు బలికాకుండా వుండవలెను. కేవలం ప్రాపంచిక సౌకర్యములు మన లక్ష్యం కాకూడదు. అల్లాహ్ తఆలాకు కృతజ్ఞులుగా వుండుటకు అల్లాహ్ తఆలా మనకు ధార్మిక, ప్రాపంచిక వరములను ప్రసాదించు గాక! మనము ఎల్లప్పుడు అతని సమక్షములో మోకరిల్లుతు అతని శాశ్వత ఆరాధకులము అగుదుము గాక!.

ఇదే విధంగా మరో విషయము కూడ నేను సూచించదలచితిని. ప్రస్తుతం కరోనా మహమ్మారి వ్యాపించి వున్నది. ఇది మొత్తం ప్రపంచాన్నే అతలాకుతలం చేసినది. దీని నుండి దూరముండుటకు, అల్లాహ్ తఆలా కరుణను పొందుటకు ప్రత్యేకంగా చాలా దుఆలు చేయండి. ఇంకా ఏ ఏ దేశాలలో అహ్మదియ్యత్‌కు తీవ్ర వ్యతిరేకత ఎదురగుచున్నదో, అక్కడ వారి జీవిత మనుగడ కష్టతరమైనదో వారి కొరకు కూడ చాలా దుఆలు చేయండి. అల్లాహ్ తఆలా వారి కొరకు సౌలభ్యములను కల్పించుగాక! పాకిస్తాన్ అహ్మదీయులు కూడ ప్రత్యేకంగా ఈ రోజులలో, తర్వాత కూడ దాన ధర్మములు, దుఆల వైపు చాలా శ్రద్ధ చూపవలసిన అవసరమున్నది. ఈ దుఆలు, అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు చేయు ఈ ప్రయత్నములు శత్రువు ప్రతి దాడిని, కుట్రను విఫలము, అసఫలము చేయును. ఇన్షాఅల్లాహ్. **రబ్బి కుల్లు షైయిన్ ఖాదిముక రబ్బి ఫహ్ఫజ్నీ వన్సుర్నీ వర్హమ్నీ, అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిమ్ వ నవూజుబిక మిన్ షురూరిహిమ్** అను దుఆలను చాలా చదవండి. కాని నోటితో చదవబడే దుఆలు మాత్రమే సరిపోవు. మేము ఏ దుఆలు చేయాలని ప్రజలు అడుగుతుంటారు. మనము నమాజులను చాలా చక్కగా చదవనంత వరకు, వాటి హక్కులను చెల్లించనంత వరకు కేవలం నోటితో దుఆలు చేయడం సరిపోదు. రమజాన్‌లో నమాజులకు చేసుకున్న ఏర్పాట్లను తర్వాత కూడ చేయవలెను. అప్పుడే అల్లాహ్ తఆలా కరుణ, సహకారమును సరియైన రీతిలో మనము ఆకర్షించువారము కావచ్చును.

ఇదే విధంగా అన్ని రకాల కుట్రల నుండి దూరముండుటకు కూడ చాలా దుఆలు చేయండి. ఈ రమజాన్‌లోని మిగిలిన ఇంకా 4,5 రోజులను విజయవంతంగా గడుపుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! రమజాన్ తర్వాత ఈ పుణ్యములను కొనసాగించువారమగుదుము గాక! మనము మన దుఆలను ఎంత వరకు విస్తరిస్తామో అంత ఎక్కువ అల్లాహ్ తఆలా శుభములు మనకు లభించును. కావున ప్రతి అహ్మదీ ప్రతి ఒక్క అహ్మదీయుని అన్ని రకాల కష్టములు దూరముగటకు దుఆలు చేస్తుండవలెను. దీని వలన తెలియకుండానే పరస్పరం సోదరభావము, ఆప్యాయత, సంబంధముతో కూడిన వాతావరణము ఏర్పడును. అల్లాహ్ తఆలా శుభముల నుండి అధిక భాగము లభించును. కాని అధిక ప్రేమ, ఆప్యాయత అను ఒక ఆచరణాత్మక లాభము కలుగును. సాధారణంగా ముస్లిం సమాజము కొరకు కూడ దుఆ చేయండి. వీరు ఎటువైపు నడుస్తున్నారో, ఈ కాలపు ఇమామ్‌ను నిరాకరించి వీరు తమ ఇహపరలోకమును చెడగొట్టుకుంటున్నారు. అల్లాహ్ తఆలా వీరిని రక్షించుగాక! ఏది ఏమైనప్పటికి రమజాన్‌లో కూడ రమజాన్ తర్వాత కూడ మరల మరల దుఆలు చేస్తూ వుండుట మన కర్తవ్యము. అల్లాహ్ తఆలా అందరిని అనుగ్రహించుగాక!.

---ఖుత్బా సానియా----

---

సయ్యిదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు ఇలా తెలిపారు: "తహ్రీకే జదీద్‌ను నేను క్రొత్తగా ప్రారంభించానని భావించకండి. ఒక విధముగా చెప్పదలచినచో ఇందులో పేర్కొనబడిన ప్రతి అక్షరంను నేను పవిత్ర ఖుర్ఆన్ ద్వారా నిరూపించెదను. ఇందులోని ప్రతిఒక్క ఆదేశాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలలో చూపించెదను. అందుకు ఆలోచించే మేధస్సు, విశ్వసించే మనస్సు తప్పకుండా కావాలి. కావున నేను ప్రకటించిన ఈ ప్రకటన నా నుండి అని భావించకండి. మీ ప్రాణాలు ఎవరి చేతిలో ఉన్నవో అతని ఆదేశాను సారమే నేను ప్రకటించాను. ఒకవేళ నేను మరణించిన కూడ అతడు మరొకరితో ఈ పదాలనే పలికించును. ఒకవేళ అతడు మరణించిన కూడ మరొకరితో పలికించును. అంతేగాని మీరు నిబద్ధతతో దీనిని పాటించేవరకు మిమ్ములను వదిలి వేసేవాడు కాదు."
(జుమా ప్రసంగం, డిసంబర్ 13, 1935, అల్ ఫజల్ డిసంబర్ 21, 1935).




**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

(2వ పేజి తరువాత) ఇతర ప్రాంతములకు వెళ్ళినచో దుస్తువులు దూళిమయమగునని ఎల్లప్పుడు గుర్తుంచుకొనవలెను, ఎల్లప్పుడు ధార్మిక సేవా కార్యక్రమముల కొరకు సిద్దంగా నుండవలెను, అంతేకాకుండా నమాజ్‌లో ఏకాగ్రతను కేంద్రీకరించకుండ ఉన్నతమైన దుస్తువులను దరించాను, ఇస్త్రీ చేసిన వస్త్రములను దరించాను అని మనసును దుస్తువులపై మళ్ళించరాదు.

ఏమైనప్పటికి ఏనాడు మీరు ధార్మిక కార్యక్రమములను మరచిపోకూడదు, అప్పుడే ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత ఇచ్చిన వారగుదురు, అదే విధముగా రుచికరమైన వంటలను నిషేదించలేదు, కాని ఆ వంటకాలు మీ ధార్మిక కార్యక్రమాలలో ఆటంకం కల్గించునట్లు ఉండకూడదు. కావున మనము ఎల్లప్పుడు మన కార్య నిర్వాహనపై దృష్టి కేంద్రీకరించుకొనుచు ధార్మిక కార్యకలాపాలలో ఆటంకం కల్గించు పనులను దూరం చేసుకొనవలెను.

ఈ సందర్భంను అనుసరించి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) ఇలా ఉపదేశించిరి, రెండు రకాల వ్యక్తులను మనము ప్రపంచంలో చూస్తుంటాము, అందులో ఒక్కరు ఇస్లాంను స్వీకరించి ప్రపంచ వ్యాపార వ్యవహారములలో నిమగ్నమైపోతారు, అలాంటి వారిపై షైతాను ఆధిపత్యం వహించును, వీరు పూర్తిగా ప్రపంచంలోనే నిమగ్నమైపోతారు, మరల ఇలా ఉపదేశించిరి. వ్యాపారం చేయడం తప్పు అని తెల్పడం లేదు, పొరపాటు కాదు, సహాబాలు వ్యాపారాలు కూడ చేసేవారు, ఐనను వారు ధర్మమునకు ప్రపంచముపై ప్రాముఖ్యతనిచ్చేవారు, వారు ఇస్లాంను స్వీకరించిన తర్వాత హృదయాలను పరిమళింప జేసే నమ్మకమైన ఇస్లాంకు సంభందించిన వాస్తవ జ్ఞానాన్ని పొందిరి, ఈ కారణం వలనే అనేక సంధర్భాలలో షైతాన్ దాడులనుండి కూడ వారు వెనుకంజ వేయలేదు, నిజాయితిని వ్యక్తపరచడంలో కూడ వారికి ఏ విషయం ఆటంకం కల్గించలేదు. మరల ఇట్లనిరి, ఎవరైతే పూర్తిగా ప్రపంచ బానిసై ఉందురో వారు చివరికి ప్రపంచ ప్రేమికులుగానే మిగులుదురు. అలాంటి వారిని షైతాను లోబర్చుకుంటుంది, వారిపై ఆధిపత్యంను చెలాయిస్తుంటుంది. రెండో వర్గం కేవలం ధార్మిక అభివృద్ధి కొరకు కృషి చేస్తు ఉంటారు, ఈ వర్గంను దైవ వర్గీయులుగా పేర్కొనడం జరుగుతుంది, అంతేగాక వారు ఎల్లప్పుడు షైతానుపై విజయము సాదిస్తూనే ఉంటారు.

(మల్ఫూజాత్ సంపుటి, 3, పుట 193, 194, 1985)

ప్రారంభములోనే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) ఉపదేశంను ప్రస్తావించినట్లు ప్రపంచముపై ధర్మమునకు ప్రాధాన్యత ఇచ్చినచో బైఅత్ ఉద్దేశము పూర్తి అగును, అంతే గాక దాని భావాన్ని పొందడం కొరకు ప్రాపంచిక పనులతో పాటు ధార్మిక అవగాహనను మరియు దానిని తమపై క్రమబద్దీకరించుకోవడం కూడ చాలా అవసరం, ధార్మిక అవగాహన లేనిచో ప్రపంచముపై ప్రాముఖ్యతనిచ్చే ధర్మము అనగా ఏమిటో తెలియరాదు, ఇప్పుడు ఇస్లాం ప్రాథమిక సూత్రాలలో నమాజు ఒక ప్రధాన అంశం, ఐనప్పటికి ముసల్మానులలో అనేకులు ఒక విధముగా తెల్పినచో 80% కన్నా అధికులు నమాజును సల్పటం లేదు, ఒకవేళ అకస్మాత్తుగా ఏదో ఒక నమాజును సల్పవలసి వచ్చినచో వేగంగా, తొందరగా ఎవరో బలవంత పెట్టినట్లు నమాజు సల్పుదురు. అందులకే హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఇలా వివరించిరి, ప్రముఖులలో అధికులు నమాజు సల్పుటలో నిర్లక్ష్యం వహించుదురు, ఆ విధముగానే నవాబులు, జాగీర్‌దారులను గూర్చి వివరించుచు ఇలా వ్రాసిరి, వారి దృష్టిలో సామూహిక ప్రార్ధన ఒక సాదారణ ముసల్మానుకు పందిని భుజించునట్లుగా నుండుననిరి. (ఖుత్బాతే మహమూద్ సంపుటి 12, పుట 80, 29 మార్చి 1929)

అనగా చాల అయిష్టతతో సలుపుదురు, ఇది కేవలం నాటి కాలం నాటి విషయం కాదు, నేడు కూడ నేను తెల్పినట్లు ధనికులలో అధికులు ఏ మాత్రం ధనం లభించిన లేదా ధనికులైన వారు నమాజ్‌లనుండి దూరమౌతుంటారు, ఒకవేళ వారు నమాజ్ చేసినచో నమాజ్ చేయు విధానం వారికి సరిగా తెలియదు, నమాజ్ సల్పువారు మానవుల హక్కులను కాపాడుతూ వుంటారు, నమాజ్‌లు పవిత్ర మార్పును కల్గించునని అల్లాహ్ ఖురాన్ మజీద్‌లో తెలిపెను, నేడు చర్చించదగిన విషయం ఏమనగా పాకిస్తానులో అహ్మదీయేతర ముస్లింల మస్జిదులు అధికులతో నిండుచున్నవి, అదే వాస్తవమైనచో ఆ అసంఖ్యాకుల వలన నమాజ్ చేయు వారిలో ఎలాంటి మార్పు కల్గుచున్నది ? ముల్లాలు మరియు ప్రసంగీకుల వెనుక నమాజ్ చేయు వారికి వారు కేవలం ద్వేషంను తప్ప మరొకటి ఏమి భోదించుచున్నారు ? అందుకే ఆ నమాజీకుల సంఖ్య అధికమైనప్పటికి, ద్వేషపూరిత భావాలు కూడ అధికమౌచున్నాయి. మన వ్యతిరేకతలో వారు చేయుచున్నది కొనసాగించడమే గాక వారిలో వారే ఒకరినొకరు హింసించుకొనుచున్నారు, దీనికి కారణం వారి ప్రార్ధనలు ధర్మముకు ప్రాముఖ్యత నిచ్చుటకు కాదు, ప్రపంచ సాధన కొరకు మాత్రమే. చూడటానికి మాత్రం ఒక గొప్ప ఉద్దేషంతో మస్జిద్‌లో ప్రవేశించుదురు, కాని అంతర్గతంగా వారి మనసులో ప్రపంచ కోరికలుండును. కావునా ఉన్నతమైన లక్ష్య సాదన కొరకు మన ఆలోచనలను కూడ ఉన్నతంగా చేసుకోవలసి యుండును. అంతేగాక త్యాగాలు కేవలం స్వంత ప్రయోజనాలకు కాకుండా అల్లాహ్ అనుగ్రహము కొరకు అంకితం చేయవలెను, ఒకవేళ ఈ అసంఖ్యాకులు అల్లాహ్ హక్కులతో పాటు, మానవుల హక్కులను నెరవేర్చవలెను అనే ఉన్నత లక్ష్యసాధన దృష్ట్యా మస్జిద్‌లో ప్రవేశించనిచో, ధర్మ వ్యాప్తి, ఇస్లాం స్థిరత్వం కొరకు ప్రయత్నించనిచో వారి ప్రార్ధనలన్నియు వృధానే, సాధారణ ముసల్మానుల బాధలు అహ్మదీయులమైన మనకు గతంను మించి వారివైపు శ్రద్ద కనబర్చునవిగా కావలెయును, మనము ధర్మముకు ప్రపంచముపై ప్రాముఖ్యతనిచ్చు వాగ్దానము లేదా వాక్యమును ఏవిధముగా అర్దం చేసుకున్నాము, లేదా ఏవిధముగా అర్దం చేసుకోవలయునో తెల్పునది కావలెయును.

మనము అల్లాహ్ హక్కులను చెల్లించుచు మానవుల హక్కులను చెల్లించవలసి యున్నది, అంతేగాక ఇస్లాం ధర్మపు వ్యాప్తి కొరకు, దాని స్థిరత్వం కొరకు పాటుపడవలసి యున్నది, అలా ఐనచో మనము కోరుకున్నంత వరకు ప్రపంచ సాధనాలనుండి లబ్ధి పొందుట మనకు అనుగుణమగును, ఇస్లాం యొక్క అద్భుతమైన సందేశాన్ని ప్రపంచంలో వ్యాపింపజేయు భాద్యత మనకు అప్పగించబడినది, దానిని మనము నెరవేర్చవలెను, ఖురాన్ మజీద్‌ను కూడ అనేక భాషలలో అనువదించవలసిన బాధ్యత మనపైనే గలదు, దానిని కూడ పూర్తిచేయవలెను, మస్జిదులు కూడ ప్రతిచోట నిర్మించవలసియున్నది, తద్వార నిజమైన భక్తులను తీర్చిదిద్దు భాగ్యమును మనము పొందగలము, దానిని కూడ నెరవేర్చవలసి యున్నది, ప్రపంచపు అన్ని దేశాలలో మనము ప్రణాళిక సంఘాన్ని ఏర్పాటు చేయవలసి యున్నది, మానవ విలువలను ఉన్నత స్థాయికి చేర్చవలసిన బాధ్యత కూడ మనపై గలదు, ఒకవేళ ఇవన్నియు మనము ప్రపంచ సాధనతో పాటు కొనసాగించినట్లయితే ప్రపంచ సాధన కూడ ధర్మ బద్ధమే, అలా కానిచో మన క్రమబద్ధమైన పనులు కూడా నిషేదితమే.

ఒకవేళ కొత్త ఐ ఫోన్ కొనదల్చినచో లేదా ధనం రావడం వలన కారు కొనవలసి వచ్చినచో లేదా దుస్తువులు కొనవలసి వచ్చినచో ఆ వస్తువుల కొనుగోలు కొరకు మనము చందాను సరైన సమయములో చెల్లించని యెడల ఆ నిత్యవసర వస్తువులు కూడ మనకొరకు నిషేదిత వస్తువులుగా మారును, లేదా ఒక చోట మస్జిద్ నిర్మాణం జరుగుచున్నచో అచటి ప్రజలు వారి స్వంత ప్రయోజనాల కొరకు వెచ్చించుచున్నచో అవి మనకు లేదా ఒక సాధారణ మానవునికి సాధారణ పరిస్థితులలో అనుమతించదగినవే అయినప్పటికి అట్టి పరిస్థితులలో అవి నిషేదితమైనవిగా భావించబడును. ఒహద్ యుద్ధ సమయములో ఎన్నోరోజుల నుండి ఆకలిగొని యున్న ఒక సహాబి, విజయ స్థితి నెలకొనిన తర్వాత యుద్ధం చేస్తూ పక్కకు తప్పుకొని తన వద్దనున్న ఎండిన ఖర్జూరములు తినసాగెను, ఆ సమయములో అవే అతని భోజనము, ఆ స్థితిలో అతను రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అమరుడయ్యారనే అసత్యపు వార్త వ్యాపించగా, అది వినిన ఆ సహాబి వెంటనే తన వద్దనున్న ఖర్జూరమును విసిరివేసి, సైన్యములో చేరి చివరికి అమరుడయ్యెను. ఆ సమయములో అతడు తన శరీరాన్ని ఆకలిని లెక్క చేయకపోవడమే గాక ఆ ఖర్జూరములు తినడం కూడ పాపంగా భావించెను, ఎందుకనగా ఆ సమయములో ధర్మము ఖర్జూరములు తినడం పాపంగా భావించెను, కావున ధార్మిక విషయములో ఏ పని ఆటంకమును కల్గించునో ఆ పని ఎంత గొప్పదైన, ఉన్నతమైనదైన అది నిషేదితమైనదే. మరియు ఏ విషయమైతే ధార్మిక వ్యవహారానికి ఆటంకం కలుగచేయదో, అది ఎంత చిన్నదైన చెడుగా భావించబడదు, కావున మనలో మన హృదయ స్పందనలను అల్లాహ్ అనుగ్రహములను పొందుటకు అనుగుణమగు దృక్పధంను కల్పించు కొనవలసిన అవసరం ఎంతైనా గలదు.

అల్లాహ్ తాలా మనోభావాలను గుర్తించగల్గుతాడు, మనో భావాలను గుర్తించే విషయంలో గల ఉల్లేఖనం ఏమనగా రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఒకమారు మస్జిద్‌లో కూర్చుని యుండిరి, అనుచరులు కూడ మహా ప్రవక్త (స.అ.వ) వెంటనుండిరి, ఈ వ్యవధిలోనే ముగ్గురు వ్యక్తులు మస్జిద్‌లోకి ప్రవేశించిరి, వారిలో ఇద్దరు రసూలె కరీం (స.అ.వ) సన్నిదిలో నిల్చునిరి, మరొకరు వెళ్ళిపోయెను, ఆ ఇరువురిలో కూడ ఒకరు రసూలె కరీం (స.అ.వ) సమీపంలో కొంత చోటు ఖాళీగా ఉండగా ఆ చోటున కూర్చొనెను, రెండవ వ్యక్తి అనుచరుల చివరన తాను నిలబడిన

| **పవిత్ర ఖుర్ఆన్ బోధనలు** | **ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసింపుడు. ఇది మీకు మంచిది. అయినను మీరు నిరాకరించినచో భూమ్యా కాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171).** |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| **పవిత్ర ఖుర్ఆన్ బోధనలు** | **ముందు విశ్వసించి, తరువాత విశ్వాసరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి సరియైన మార్గమును చూపడు. (నిసా: 138)** |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

స్థానంలోనే చోటు ఉన్నందున అచటనే కూర్చొనెను, మూడవ వ్యక్తి మస్జిద్‌లో చోటు లేదని భావించి వెళ్ళిపోయెను, నేను ఆ ముగ్గురు వ్యక్తుల స్వభావం తెల్పవలెనా ? వారిలో ఒకరు అల్లాహ్ సన్నిదిలో రక్షణ కోరుకొనగా అతనికి రక్షణ లభించెను, అతడు నా సమీపంలో ఆసీనుడైన వ్యక్తి. రెండో వ్యక్తి బిడియపడెను, అల్లాహ్ కూడ అతని పట్ల బిడియంను ప్రదర్శించెను, అనగా అతను ఆ సమావేశంలో కూర్చొవడం అతని పాపముల విముక్తికి కారణమయ్యెను, అతను బిడియం ప్రదర్శించెను, అల్లాహ్ అతనిని కప్పి పుచ్చెను. మూడవ వ్యక్తి అల్లాహ్ తాలాతో దూరంగా వెళ్ళెను, అల్లాహ్ కూడ అతని నుండి దూరంగా నుండెను. (బుఖారి, కితాబుల్ ఇల్మ్)

ఈ ముగ్గురు వ్యక్తులు ప్రవేశించుట, కూర్చొనుట మరియు వారిలో ఒకరు వెళ్ళిపోవుట, చూడటానికి సాధారణ విషయమే ఐనను ఆ మూడవ వ్యక్తి దృష్టిలో సంభాషణ నావరకు చేరనప్పుడు ఇక్కడ కూర్చొవడం వృధా అని భావించెను, కాని వారి ఈ పనులన్నియు, వారి ద్వారా ప్రదర్శించబడినవి, వీటి అనుబంధం వారి హృదయాలలో ఉన్నందున హృదయంలో కల్గినవి. వారి మనోభావాలు అవి, అంతేగాక అల్లాహ్ తాలా దృష్టి మనోభావాలపైనే ఉండును, వాటి ఫలితాలు కూడ వారి మనో భావాలకనుగుణముగానే ఉండును, అందుకోసమే ఫలితాల దృష్ట్యా మరియు ప్రయోజనాల దృష్ట్యా మనోభావాలు చాలా ముఖ్యమైనవి, ఇది గుర్తుంచుకొనవలసిన విషయము, అందుకే అల్లాహ్ తాలా కూడ వారి ప్రకారమే వ్యవహరించెను, అల్లాహ్ తాలా మనోభావాలను గుర్తెరుగును, అతను వారిని వారి మనోభావాల ద్వారా ఎవరు ఎంత వరకు ముందుకు సాగుదురని పరీక్షించెను, మరియు ఎవరు సోమరితనమును ప్రదర్శించుదురని కూడ తెలుసుకొనెను, మొదటి ఇద్దరికి వారి సంకల్పంనకు అనుగుణంగా బహుమానాలు లభించినవి కాని మూడవ వ్యక్తి దురదృష్టవంతుడే గాక కోపానికి కూడ గురైనాడు.కావున విశ్వాసులందరు తమ లక్ష్య సాధన కొరకు ఎంత వరకు త్యాగాలు చేయుచున్నారో పరీక్షించుకోనవలెను, ఒక వేళ అతను చేయవలసినన్ని త్యాగాలు చేసినచో అతను తప్పక అల్లాహ్ సహాయమును, ప్రయోజనాలను పొందును, త్యాగము ఏనాడైనా స్థోమతకు అనుకూలంగా నైన లేదా అవసరముకు అనుగుణముగానైనా ఉంటుంది, ఎల్లప్పుడు స్థోమతకు అనుగుణముగానే త్యాగాలు చేయవలెయుననడం సరైనది కాదు, కొన్ని సందర్భాలలో శాసనాల అవసరంనకు అనుగుణముగానే త్యాగాలను కోరడం జరుగుతుంది. ఉదా॥ కొందరు నిలుచున్న చోటుకి ఒక బాటసారి వచ్చి నూరు రూపాయలు అడిగినచో అతని అవసరం సరైనదే ఐనచో వారిలో కొందరు లేదా అచట నిల్చున్న వారు తమ స్థోమతను బట్టి అతని అవసరంను పూర్తి చేయుదురు, ఐనను మరో పది రూపాయులు తక్కువైనచో ఇంతలో మరెవరైన స్థోమతగల వ్యక్తి వచ్చినచో, అతను కోరుకున్నచో అతను ఒక్కడే ఆ బాటసారి అవసరంను తీర్చగలడు, లేదా అవసరానికనుగుణముగా అతనికి కావలసిన పది రూపాయల సహాయము చేయకల్గినచో, ఈ సహాయము అతని అవసరానికి అనుగుణముగా చేయబడినదగును. అతని స్థోమత ఇంతకు అధిక రెట్లు ఉన్నను, అవసరంను మాత్రమే తీర్చబడినదగును. ఇది అవసరంనకు తగిన త్యాగము అనబడును, దీనిని ఆ స్థోమతగల వ్యక్తి పావన సంకల్పంతో చేసినచో, దీని ప్రతి ఫలం కూడ అతనికి చేరును. అదే విధముగా చందాను గూర్చి ఏదైన విన్నపం చేసినచో ప్రజలు వందలలో, వేలలో చందాలు ఇచ్చెదరు. కాని ఒక పేదవాడు అతని స్థోమతను బట్టి కొన్ని రూపాయలే చందా ఇచ్చినను హృదయములను గుర్తెరుగు అల్లాహ్ వారి వారి సంకల్పంనకు అనుగుణముగా ప్రతి ఫలంలు ఇచ్చును. అలాంటి వ్యక్తులే తమ లక్ష్య సాధనను పొందిన వారగుదురు. అదే విధముగా ఒక ధనవంతుడు కూడ అవసరంనకు అనుకూలంగా కొద్ది ధనమునైన సహాయం చేసినచో ఆ బాటసారికి సహాయంను అందించి తన లక్ష్యంను పొందెను.మరియు ఆ బాట సారి కూడ తన స్థోమతకు అనుగుణముగా లేక అల్లాహ్ అనుగ్రహము కొరకు సహాయం అందిచిన వారితో తన లక్ష్యమును త్వరిత గతిలో చేరుకొనెను.

అందుకొరకే ఒక హదీసులో ఇలా ఉల్లేఖించబడినది. ఒక సందర్భములో మహా ప్రవక్త (స.అ.వ) ఇలా తెల్పిరి, ఒక పైస చందా ఇచ్చువాడు లక్ష రూపాయల చందా ఇచ్చువాని కంటే ఆధిక్యతను సంతరించుకొనును, ఎలా అనగా ఒక వ్యక్తి వద్ద రెండు పైసలు ఉండగా అందులో ఒక పైస అతను చందా ఇచ్చెను, మరొకరు లక్షాధిపతి ఐనప్పటికి అతడు కేవలం ఒక లక్ష రూపాయలు మాత్రమే చందా చెల్లించెను, వాస్తవానికి అతని స్థోమతలో లక్ష రూపాయలు చాలా తక్కువ.

(సనన్ నిసాయి, కితాబుజ్జకాత్)

| హదీస్ వాఖ్యములు | ''ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను'' (అబూ దావూద్, కితాబుల్ మనాసిక్) |
| --- | --- |

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

కావున ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసినది ఏమనగా ముఖ్య లక్ష్యం అల్లాహ్ అనుగ్రహమై యుండవలెను. ఆ ఖర్చు వ్యవహారములో ఇరువురి లక్ష్యం అల్లాహ్ అనుగ్రహమే. కావున విశ్వాసి ముఖ్య ఉద్దేషం ఎల్లప్పుడు అల్లాహ్ అనుగ్రహమును పొందునట్లు తమ సంకల్పంను మార్చుకొనవలెను, లక్ష్యం అల్లాహ్ అనుగ్రహమును పొందడమే ఐనచో అందులోనే అతని క్షేమము, విజయములు ఉన్నాయి, అల్లాహ్ అనుగ్రహమును పొందుటకు అనుగుణంగా తమ హృదయాలను క్రమబద్దీకరించుకోవడంలోనే అతని క్షేమము విజయము ఉన్నాయి, దీనినే ధర్మమును ప్రపంచముపై ప్రాముఖ్యతనిచ్చుట అనబడును. నేను తెల్పినట్లు మనకు గొప్ప గొప్ప కార్యనిర్వాహక బాధ్యతలు అప్పగించబడినాయి, గౌరవ మర్యాదలు, ప్రాణాలను కూడ త్యాగము చేయుదుమని మనము వాగ్దానము చేయుచున్నాము, అందుకోసం మనము ఏవిధముగా మన శక్తి యుక్తులను ఉపయోగిస్తూ ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతనిచ్చెదము అని ఎల్లప్పుడు బాధ్యతాయుతముగా ప్రవర్తించవలసి యున్నది. అన్సారుల్లాహ్ సమావేశాలు కూడ నేటి నుండి ప్రారంభమగుచున్నవి, వారు కూడ వారి కార్యనిర్వాహణ కమిటి సమావేశాలలో ఈ విషయంపై ఆలోచించవలెను, ప్రత్యేకించి ఈ సమావేశాల సమయంలో మనలను మనము ఎంత మేరకు ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతనిచ్చు స్థోమతలను పెంచుకోగలమని పరిశీలించుకొనవలెయును, స్థోమతలను పెంచుకొనవలెయును, పెంచుకొనుటకు ప్రయత్నించవలెను, అన్సారుల్లాహ్ వారు వారి వయస్సు దృష్ట్యా ఇతరులకు మార్గదర్శకులు కావలెయును.

అల్లాహ్ తాలాకు మన వస్తువుల అవసం ఎంత మాత్రం లేదు, ఇది అతని కరుణ మాత్రమే, అతనే ధర్మమునకు ప్రపంచముపై ప్రాముఖ్యత ఇచ్చినచో నా అనుగ్రహము పొందెదరు అని మనకు అవకాశంను కల్పించడం జరిగినది, లేనిచో మన ధనము అల్లాహ్ కు అవసరం లేదు, అల్లాహ్‌కు మనతో గాని ఇతరులతో గాని ఎలాంటి అవసరం లేదు, ఈ సాధనాలన్నియు, వస్తువులన్నియు బంగారం, వెండి, భూమి మొ॥ అన్నియు అతడే సృష్టించడం జరిగినది, అతడు కోరినచో ధార్మిక కార్య నిర్వాహకులకు ఆ సంపదనంతయు పంచిపెట్టగలడు, స్వయంగా ఏర్పాటు చేయగలడు, కాని అతడు మన లక్ష్యంను గుర్తు చేస్తు దానిని సాదించడం కొరకు త్యాగాలు చేయవలెనని ప్రోత్సహిస్తూ అతని అనుగ్రహములకు వారసులము కావలెయునని ఆశిస్తున్నాడు. కేవలం అతడు సంపదలనే ఇవ్వలేదు, సంతానంను కూడ ప్రసాదించెను. అల్లాహ్ తాలా పిల్లల సంస్కరణ మార్గాలను మరో విధముగా కూడ నిర్ణయించగలడు కాని తల్లిదండ్రులకే వారి సంస్కరణ బాధ్యతలను అప్పగించడం జరిగినది, వారి కొరకు మీ సామర్థ్యమును బట్టి ఖర్చు చేయుము, తద్వార వారు ధార్మిక కార్య నిర్వాహణలో ప్రయోజకులు అవుతారు, కావునా ప్రతి అహ్మదీ తల్లిదండ్రుల ప్రధానమైన బాధ్యత ఏమనగా ధార్మిక కార్య నిర్వాహణకు అర్హులు అగునట్లు తమ పిల్లలను తీర్చిదిద్దగలరు, అప్పుడే ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత నిచ్చెదము అను వాగ్దానము మరియు హక్కు పూర్తి అగును, మీ పిల్లలను బాల్యం నుండే ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత నిచ్చే అవగాహణ కల్గునట్లు వారిని తీర్చిదిద్దగలరు. అల్లాహ్ తాలా ఈ బాధ్యతలు మనకు అప్పగించి పరీక్షించడం జరుగుతుంది, అదే విధముగా అనుగ్రహించడం కూడ జరుగుతుంది.

ఇచట నేను అన్ని శాఖల అధికారులను కోరునది ఏమనగా ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత నిచ్చెదము అనే వాగ్దానమును నెరవేర్చు బాధ్యత ఇతరులకన్న తమకు ఎక్కువ గలదని భావించవలెను. ఒక ప్రధాన లక్ష్య సాధన కొరకు వారిని కేటాయించడం జరిగినది, కావునా వారు తమ సామర్థ్యములకనుగుణముగా త్యాగములు చేయవలెను, అదే విధముగా చిన్నస్థాయి, వార్డుల స్థాయి నుండి జాతీయస్థాయి వరకు ప్రతి అధికారి తమ సామర్థ్యమును పరిశీలించుకొనుచు తమ వాగ్దానమును నెరవేర్చుటకు కృషి చేయవలెను. కృషి చేయుటకు ప్రయత్నించవలెయును, అల్లాహ్ మన సంకల్పంను తెలుసుకొనును అని ప్రతి ఒక్కరు గుర్తుంచుకొనవలెను. అంతేగాక పరిపూర్ణ దృక్పథంతో బాధ్యతలు నిర్వర్తించు వారిపై అల్లాహ్ సంవృద్ధిని ప్రసాదించును. వారికి తన సన్నిధిలో ఆశ్రయం ఇచ్చును, కావున అధికారులందరు ఈ స్థాయిని చేరుకొనుటకు శత విధాల ప్రయత్నించవలెను, అల్లాహ్ తాలా ప్రతి శాఖాదిపతికి, అహ్మదీయులందరికి, నాతో పాటు మీ అందరికి కూడ ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత నిచ్చెదము అను వాగ్దానమును నెరవేర్చుటకు అవగాహణను మరియు దానిపై ఆచరించు అవకాశంను అనుగ్రహించు గాక ! ఆమీన్.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad

దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 03, JUN 2021 Issue No. 22.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

అక్టోబర్ 7, సోమవారం 2013

ప్రశ్నోత్తరాల సమావేశం (మిగితా భాగం)

ప్రజలు ఇస్లాం మరియు ఉగ్రవాదాన్ని ఎందుకు కలుపుచున్నారు? అని ఒక బాలిక అడిగిన ప్రశ్నకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఈ విధముగా సమాధానం ఇచ్చారు: నేడు ఉన్నటు వంటి ఉగ్రవాద సంస్థలు అల్ ఖాయిదా, తాలిబాన్, బూకోహరామ్ మరియు ఇతర క్రొత్త క్రొత్త సంస్థలన్నియు వెలుగులోకి వస్తున్నాయి. వాటిలో ఎక్కువగా ముసల్మానులే ఉన్నారు. అందువలన బహుశా ఇస్లాం మరియు ఉగ్రవాదము రెండు ఒకటే అని ప్రజలు భావిస్తున్నారు. మనమే ఈ తప్పుడు అభిప్రాయాన్ని, తప్పుడు ఆలోచనలను దూరం చేయాలి. ఈ రెండు ఏమాత్రం ఒక్కటి కాదు.

హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: ఇక్కడి బుక్‌స్టాల్‌లో పాత్‌వే టు పీస్ అనే పుస్తకం అందుబాటులో ఉన్నది. అందులో నేను వివిధ దేశాలలో ప్రసంగించిన ప్రసంగాలను కూర్పు చేయడమైనది. అనేక మంది ప్రజల ముందు ఆయా ప్రసంగాలను ఇస్తుంటాను. అంతేగాకుండా ఇస్లాంను మరియు ఉగ్రవాదాన్ని కలుపకండి, ఇవి రెండు వేరు వేరు అని వారికి తెల్పుతుంటాను. కాని ప్రజల స్వార్థ ప్రయోజనాలు ఈ రెండింటిని కలపడంలోనే ఉన్నాయి కావున వారు ఆ రెండిని కల్పుచున్నారు. కావున మీరు ఈ పుస్తకాన్ని కొనుగోలు చేసి, చదవండి. వక్ఫీనే నౌ బాలబాలికలకు ఈ పుస్తకాన్ని 2 డాలర్లకు ఇచ్చినచో బాగుంటుంది. ఈ పుస్తకంలో అనేక సమాధానాలు పొందుపర్చబడ్డాయి. మీరు అన్ని కోణాలలో సమాధానాలు లభించును.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: ఇస్లాం బోధనలు ఉగ్రవాదానికి పూర్తి భిన్నముగా ఉన్నాయి. ఇస్లాం ఏనాడు కూడ తనవైపు నుండి యుద్ధాన్ని ముందుగా ప్రారంభించలేదు. ఏనాడు కూడ ఉగ్రవాదంను బోధించలేదు. మక్కాను జయించిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అందరిని క్షమించివేశారు. తమ శత్రువులను కూడ క్షమించివేశారు. దౌర్జన్యంను8 పవిత్ర ఖుర్‌ఆన్ ఖండిస్తున్నది. అనవసరముగా ఎవరిని కూడ హత్యచేయకూడదని పవిత్ర ఖుర్‌ఆన్ బోధిస్తున్నది. ఒకవేళ ఏ ఒక్కరిని నీవు హత్యచేసిన కూడ పూర్తి మానవజాతినే హత్యజేసినట్లు అవుతుందని తెల్పినది. నేడు చూడండి. ఈ ఉగ్రవాద సంస్థలలో ఉన్న ముసల్మానులు ఎవరిని హతమార్చుతున్నారు. వీరు క్రైస్తవులను హతమార్చడం లేదు. ఎక్కువగా ముసల్మానులనే హతమార్చుతున్నారు. ప్రతిరోజు పాకిస్తాన్‌లో దాడులు జరుగుతుంటాయి. ఇరాక్‌లో షియ్యా వర్గీయులను చంపుతున్నారు, లేక షియ్యా వర్గీయులు సున్ని వర్గీయులను చంపుకుంటున్నారు. లేకపోతే అనేక చోట మానవ బాంబులతో దాడులు చేస్తున్నారు. అన్నిచోట్ల ముసల్మానులే చంపబడుచున్నారు. చర్చిపై దాడులు జరిగాయి. ఆ చర్చిలో 100లేదా 200ల మంది క్రైస్తవులు చనిపోయి ఉంటారు. కాని ఇతరముగా చూసినచో ముసల్మానులే అధికముగా చంపబడుచున్నారు.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: మన అహ్మదీయులను కూడ చంపుతుంటారు. ఆ తరువాత మరికొన్ని చోట్ల బాంబులు పేలుస్తుంటారు. వీరే ఉగ్రవాదులు, వీరే పరస్పరం ఒకరికొకరు చంపుకుంటున్నారు. ఇందుకు ఎక్కడ కూడ అనుమతి లేదు. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో మీరు పరస్పరం కరుణించుకోండి అని తెల్పుచున్నాడు. కాని వీరు మాత్రం ముసల్మానులనే చంపుకుంటున్నారు. అనవసరముగా ఒక ముసల్మానుడిని చంపిన వ్యక్తిని నరకంలో పడవేయుదును అని అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో తెల్పినాడు. కావున వీరందరు నరకంలో పడవేయుదురు. వాస్తవమేమనగా ఇస్లాంకు మరియు ఉగ్రవాదానికి ఎలాంటి సంబంధం లేదు.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: ఇస్లాం అనగా శాంతి, సామరస్యత అని అర్థం. ఒకవేళ మీరు ఎం.టి.ఏ చూస్తున్నట్లైయితే, వక్ఫీనే నౌ బాలబాలికలు తప్పకుండా చూడాలి. ఈ సంవత్సరం జల్సా సాలాన యు.కే ముగింపు ప్రసంగంలో నేను ఇస్లాం అంటే ఏమిటి?, దాని అర్థమేమిటి?, ముసల్మానులని ఎవరిని అంటారు?, స్వచ్ఛమైన ముసల్మానులు ఎవరు?. అనే అంశాలపై ప్రసంగించాను. అంతేగాకా మీరు తప్పకుండా పాత్‌వే టు పీస్ అనే పుస్తకాన్ని కొనుగోలు చేసి, స్వయముగా చదవండి, అన్య మతస్తులను కూడ చదువించండి. ఇస్లాం ఉగ్రవాదాన్ని, తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తుందని అనేవారికి కూడ ఈ పుస్తకాన్ని ఇవ్వండి. అప్పుడు ఇస్లాం అంటే ఏమిటో వారికి కూడ తెలుస్తుంది.

వక్ఫేనౌ బాలబాలికలు పెరిగి పెద్దవారైన తరువాత సాధారణ యువతి యువకుల వలే తమ జీవనం కోసం ఏదైన ఉద్యోగం చేసుకోవచ్చునా?.

ఆ ప్రశ్నకు హుజూర్ అన్వర్ ఇలా సమాధానం ఇచ్చారు: ఒకవేళ జమాఅత్ అనుమతించినచో చేసుకోవచ్చును. లేనిచో చేసుకోకూడదు. జమాఅత్‌కు సేవ చేయవలెను. బాలికలు కూడ జమాఅత్‌ను సంప్రదించాలి. ఒకవేళ వెంటనే జమాఅత్‌కు మీ అవసరం లేదని తెల్పినచో కొంత కాలం వరకు బయట ఉద్యోగం చేసుకోవడానికి జమాఅత్ అనుమతిస్తుంది. కాని ఇందుకోసం కూడ సంప్రదించవలెను, తప్పకుండా అనుమతిని తీసుకోవలెను.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: జమాఅత్‌ను సంప్రదించకుండా అనుమతి తీసుకోకుండా ఎలాంటి నిర్ణయాలు తీసుకోరాదని ఇప్పటి వరకు మీ వక్ఫేనౌ నిర్వహాకులు మీకు చెప్పలేదా?. హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: నేను పదే పదే ఈ విషయంలో సూచనలు ఇచ్చాను. 15 సంవత్సరాలు నిండగానే వక్ఫ్ ఫారంను పూర్తిచేసి తమను తాము అంకితం చేసుకోండి. ఆపై మీ చదువులు పూర్తి అయిన తరువాత మరల మిమ్ములను మీరు జమాఅత్‌కు అంకితం చేసుకోండి. ఇందుకోసం మీరు మా చదువులు పూర్తి అయినాయి. ఇది మేము చదివిన చదువు. ఇది మా డిగ్రీపట్టా. ఇప్పుడు నేను ఏమి చేయాలో నాకు చెప్పండి అని సలహాలు కోరాలి. అప్పుడు మీకు మీరు మీ పనులు చేసుకుంటూ జమాఅత్‌కు కూడ సేవలు చేయండి అని సలహాలు ఇస్తారు. లేదా మీరే స్వయముగా మిమ్ములను మీరే పూర్తి స్థాయిలో జమాఅత్‌కు అంకితం చేసుకోండి. అప్పుడు అవసరం ఉన్నచోట జమాఅత్ మీ సేవలను వినియోగిస్తుంది.

ఏ ఏ రంగాలలో వాఖిఫాతే నౌల అధిక అవసరం ఉన్నది? అని ఒక బాలిక ప్రశ్నించినది.

ఆ ప్రశ్నకు సమాధానముగా హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: ఇంతకు ముందు కూడ నేను అనేక సందర్భాలలో తెలిపాను. నా క్లాస్‌లను వినండి. నేను ముందే చెప్పాను. వైద్యరంగం, ఉపాధ్యాయ రంగం, చరిత్ర లేదా సామాన్య శాస్త్రములో పరిశోధనలు వంటి రంగాలను ఎంచుకోవచ్చును. కాని మనకు ఎక్కువగా ఉపాధ్యాయులు మరియు డాక్టర్ల అవసరం చాలా ఉన్నది. వీటితో పాటు వివిధ భాషలను నేర్చుకోవాలి. ఫలితముగా జమాఅత్ లిటరేచర్‌ను అనువాదించుటకు సులువు అవును. ఉర్దూ భాషలో అమితమైన లిటరేచర్ ఉన్నది. ప్రస్తుతం ఆంగ్లభాషలో అనువాదించబడుతుంది. ఉర్దూ నుండి ఆంగ్లములోకి అనువాదించుము. అరబి భాష నుండి ఆంగ్లములోకి అనువాదించడం రావాలి. అనేక భాషలను నేర్చుకోవాలి. తద్వారా అనువాదించుటలో సహాయ పడవచ్చును.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: ఉపాధ్యాయ రంగం తరువాత వైద్యరంగం చాలా గొప్పది. ఆ తరువాత ఆర్కటెక్చర్ వంటి రంగాలు కూడ ఉన్నాయి. ఒకవేళ మీకు గణితం బాగా వచ్చి, మీకు ఆసక్తి ఉన్నచో మీరు ఆర్కటెక్చర్ రంగంలోకి కాలు మోపవచ్చును. ఆ తరువాత కంప్యూటర్ రంగం ఉన్నది. గ్రాఫిక్స్ వంటి రంగాలలో కూడ యువతులు రాణించవచ్చును.

ఏ దేశ పర్యటనను హుజూర్ అన్వర్ అధికముగా ఇష్టపడుతారు? లేక హుజూర్ గారి మనస్సు ఏమి కోరుకుంటుంది?. అని ఒక బాలిక ప్రశ్నించినది.

ఈ ప్రశ్నకు సమాధానంగా హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: ఎక్కడికి వెళ్ళడానికి ఇష్టం లేదు. ఒకవేళ నా ఇష్టంను గూర్చి అడుగుచున్నచో అహ్మదీయులు ఉన్న ప్రతి దేశాన్ని పర్యటించాలని వారిని కలవాలని నా మనస్సు కోరుకుంటుంది. అందుకే నేను పర్యటిస్తుంటాను. నేను విహార యాత్రకు రావడం లేదు. ఒక మంచి జమాఅత్ కావాలి. అక్కడ మంచి అహ్మదీయులు ఉండాలి. (తదుపరి సంచికలో)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz